ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శని వారం, మార్చి 23, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I I, నంబరు. 3

నందననామ సం. ఫాల్గుణ శు. 11

SATURDAY, THE 23RD MARCH, 2013

NINETEENTH SESSION, VOLUME I I, NO. 3
2ND CHAITRA, 1934 S.E.

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామనరసింహం
శ్రీమతి టి. సత్యవేదకుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**శనివారం, మార్చి 23 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.
3. ప్రత్యేక ప్రస్తావన.
4. పిటీషన్స్ .
5. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు
6. బడ్జెటు 2013-14 పై సాధారణ చర్చ.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2013, మార్చి 23వ తేది, శనివారం

## పంతొమ్మిదవ సమావేశపు తొమ్మిదవ రోజు

## (సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

### 1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

MR. CHAIRMAN: Today, I have received three adjournment motion notices.

The First Adjournment Motion Notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding need to discuss about the repercussions arising in the State on the Judgement of Hon'ble Supreme Court regarding Babli Project and estimated damage of crops in Telangana Area out of the judgement has been disallowed.

The Second Adjournment Motion Notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to take necessary steps by the Government to Run "Mid Day Meal Scheme" independently and to allocate sufficient Budget in proportion to the price rise has been disallowed.

The Third Adjournment Motion Notice given by Sri Jalli Wilson Garu and others regarding need to discuss about the indefinite hunger strike of the CPI and other Left Party Leaders as a protest against the hike of Power Tariff has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానికసంస్థలు ) ః అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు మీద 13 అక్రమ ప్రాజెక్టులు నిర్మాణం చేయడం జరిగింది. దీని వల్ల తెలంగాణాలో ఉన్న 19లక్షల ఎకరాలకు ఆయకట్టు లేకుండా పోయే పరిస్థితి రావడం జరిగింది. సాగునీరు లేకుండా పోయే పరిస్థితి ఉందని అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత, ఆ అంశం మీద అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దాని వల్ల లాభమే గానీ పెద్దగా నష్టం ఏమీ ఉండదని మొన్న ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. కానీ ఆ ప్రాంత ప్రజల్లో ఆ సందేహం ఉంది. బాబ్లీ ప్రాజక్టే గాకుండా దాని పైన అక్రమంగా ఉన్న 13 ప్రాజెక్టుల వల్ల మొత్తం 19లక్షల ఎకరాలకు సాగునీరు లేకుండా పోతుందనే ఆందోళన ఆ ప్రాంత ప్రజల్లో ఉంది. కాబట్టి దీని మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంటు వల్ల అక్కడ ఉన్నటువంటి ప్రజలకు వచ్చే నష్టం ఏమిటి, ఏవిధంగా వారికి నష్టదాయకం కాదో ప్రభుత్వం కేటగారికల్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. దీని మీద చర్చకు అనుమతించవలసిందిగా తమరిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః సుప్రీంకోర్టు జడ్జిమెంటు తర్వాత ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ the interest of the State will be protected అని అన్నారు కదా !

శ్రీ దాడి వీరభద్రరావుః వారు అన్నదేమంటే – రెండు టియంసిల కోసం మనం చూడనవసరం లేదు. అదనంగా మనకు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నుంచి రావడం జరుగుతోందన్నారు. అది ఒక టియంసి గానీ, రెండు టియంసి లు గానీ, మనకున్న హక్కును వదలుకోవడానికి వీలు లేదు. That is my humble submission.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 72829 పాఠశాలల్లో 1.50లక్షల మంది కార్మికులు దశాబ్ద కాలంగా పని చేస్తున్నప్పటికీ వీరికి కనీస సౌకర్యాలు గానీ, వసతులు గానీ కల్పించడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెటు కేటాయింపులు జరగడం లేదు. మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పని చేస్తున్న ఈ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారిపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, వీరికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరుతున్నారు. ధరలకు అనుగుణంగా ఈ స్కీముకు బడ్జెటు కేటాయింపులు చేయాలి. గుడ్డుకు అదనంగా బడ్జెటు కేటాయించవలసిన అవసరం ఉంది. వీళ్లకు కాటన్ గుడ్డతో యూనిఫార్మ్స్ ఇవ్వాలనీ ఇంకా అనేక సమస్యల మీద ఆందోలన కార్యక్రమాలు చేస్తున్నారు. మొన్న కూడా ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. ఇది సీరియస్ ఇష్యూ . బడి పిల్లలకు వండి పెడుతున్న 1.50లక్షల మంది కార్మికుల సమస్య సార్ ఇది. కాబట్టి ఈ విషయంపై సభలో చర్చించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు (అసెంబ్లీ) ః సార్, ఈరోజు పవర్ టారిఫ్, పవర్ కోతలకు వ్యతిరేకంగా పది వామపక్షాల నాయకులు డాక్టర్ నారాయణ గారు, రాఘవులుగారు, నరహరి గారు, వీరన్న గారు, గౌస్ గారు తదితరులు నిరవధిక నిరాహార దీక్షకు కూర్చున్న నేపథ్యంలో విద్యుత్ ఛార్జీలను తక్కువ చేయడం, యఫ్‌యస్ఏ ను రద్దు చేయడం అనే ప్రధాన డిమాండ్ల ను సభ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మేము నేడు వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టాం . సార్, ఈరోజు సర్దార్ భగత్‌సింగ్ గారి 82వ వర్ధంతి. ఆయన ప్రజల పక్షాన నిలబడి, వినడానికి ఇష్టపడని చెవిటి ప్రభుత్వాలకు వినబడడం కోసం సెంట్రల్ అసెంబ్లీ హాల్‌లో నేను బాంబులు వేశానని ప్రకటించారు. గత సంవత్సరం రోజులుగా యఫ్‌యస్ఏ ను రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఈ ప్రభుత్వానికి వామపక్ష పార్టీలు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ముందు చేసిన వాదనలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాలను ఏమీ పట్టించుకోకుండా చెవిటి వాని వలె ప్రభుత్వం ప్రవర్తిసున్న నేపథ్యంలో, పెంచిన విద్యుత్ ఛార్జీలు, యఫ్‌యస్ఏ లను విత్‌డ్రా చేసుకోవలసిందిగా ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. నర్సారెడ్డి (స్థానికసంస్థలు) ః అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు వల్ల ఈ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నష్టం జరుగుతోంది. ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. బాబ్లీ గాకుండా దాని పైన మరో 12 ప్రాజెక్టులను అక్రమంగా కడుతున్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసింది. బాబ్లీ గురించే గాకుండా అక్రమంగా కడుతున్న ఈ 12 ప్రాజెక్టుల గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఆర్గ్యుమెంటు చేసి ఉంటే ఈరోజు జడ్జిమెంటు ఈవిధంగా వచ్చి ఉండేది కాదు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల మనకు తీరని నష్టం జరిగింది. 26వ తారీఖున అఖిలపక్ష సమావేశం పెడుతున్నారు. వర్షాకాలం కాని సమయంలో బాబ్లీ నుండి మహారాష్ట్ర కేవలం 2.74టియంసిలు మాత్రమే వాడుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అంటున్నారు. 2.74 టియంసి లు కాదు సార్, ఒక్కొక్క ప్రాజెక్టు నుంచి వాళ్లు 8టియంసిలు, 9 టియంసిలు వాడుకునే అవకాశం ఉందని మేము గతంలో చెప్పాం. ఈ 12 ప్రాజెక్టులకు సంబంధించిన సిడిలు, ఫోటోలు మేము ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఈ 12 ప్రాజెక్టుల గురించి సుప్రీంకోర్టు ముందు చెప్పి ఉంటే ఈరోజు జడ్జిమెంటు ఇలా వచ్చి ఉండేది కాదు. కనీసం ఇప్పటికైనా ఈ 12 ప్రాజెక్టుల విషయాన్ని కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టుల దృష్టికి తీసుకెళ్లాలని మా డిమాండు .

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఈ అంశంపై రూల్-70 క్రింద నోటీసు ఇస్తాం .దయచేసి అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్ః ఇంత వరకు ఎందుకివ్వలేదు? ఇష్టమొచ్చినప్పుడు ఇస్తారు. Okay, I will allow. Give Notice under Rule-70.

శ్రీ ఉళ్లోల్ల గంగాధర్ గౌడ్ః (మైకు లేదు) సార్, బాబ్లీ ప్రాజెక్టు అంశం చాలా ముఖ్యమైంది. దీని వల్ల తెలంగాణా ప్రాంతానికి తీరని నష్టం జరుగుతోంది.

MR. CHAIRMAN: I cannot give mike. You cannot take as much time as you like. I have taken a decision to allow under Rule-70. గౌడు గారు, ఇలా చేస్తే సభ నడువదు.

శ్రీ సి. రామచంద్రయ్యః ముఖ్యమంత్రిగారు ఆల్ పార్టీ మీటింగు పెడుతున్నారు. మీరొచ్చి మాట్లాడండి. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే ప్రయత్నం ఏదీ జరగదు.

శ్రీ ఉళ్లోల్ల గంగాధర్ గౌడ్ః అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు మాకు సమాచారమే లేదు. కౌన్సిల్‌కు కూడా సమాచారం లేదు.

శ్రీ సి. రామచంద్రయ్యః అఖిలపక్ష సమావేశానికి ఎవరిని డెప్యూట్ చేయాలో పార్టీ అధ్యక్షులే నిర్ణయం తీసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ః ఆల్ పార్టీ మీటింగు డేట్ డిసైడ్ అయిందా?

శ్రీ సి. రామచంద్రయ్యః డేట్ డిసైడ్ కాలేదు సార్.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) ః అఖిలపక్ష సమావేశానికి ఎమ్మెల్సీలను పిలుస్తారా లేదా? బాబ్లీపై అఖిలపక్ష సమావేశం ఉందని చాలా రోజుల నుంచి పేపర్లలో వస్తున్న విషయాన్ని చూస్తున్నాం . ఆ సమావేశానికి ఎమ్మెల్సీలను ఆహ్వానిస్తారా లేదా చెప్పండి.

10.10

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, his suggestion/advice will be taken into consideration.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, సమావేశానికి పిలవాలని అడుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం రాజకీయ పార్టీలకు సమాచారం పంపిస్తుంది. సంబంధిత రాజకీయ పార్టీల అధినేతలే ఎవరు హాజరు కావాలనే దాని మీద డిసైడ్ చేసుకోవాలి. అది కూడా ప్రభుత్వానికి వదిలేస్తే ఎలా? సభ్యులు వాళ్ల, వాళ్ల పార్టీ నాయకులను అడగాలి. You exercise your freedom.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (మైక్ లేకుండా) ః అధ్యక్షా, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో సాగునీరు దొరకడం లేదు. రెండు టి.ఎం.సీల నీరు ఇస్తారని చెబుతున్నారు. మేము మహారాష్ట్ర నిర్మిస్తున్న 13 ప్రాజెక్టులను చూసి తిరిగి వచ్చాం. మమ్ములను అక్కడి వాళ్లు రాళ్లతో కూడా కొట్టారు.

మిస్టర్ ఛైర్మన్ ః వెంకటేశ్వర్లు గారూ.. మీకు మైక్ ఇవ్వకపోయినా పెద్దగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే 10 నిమిషాలు అయిపోయింది. దయచేసి కూర్చొండి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (మైక్ లేకుండా)ః అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతోంది. చాలా పెద్ద దారుణం జరుగుతోంది. దీనిపై తప్పని సరిగా అందరి అభిప్రాయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉంది కాబట్టి అఖిల పక్ష సమావేశానికి ఎం.ఎల్.ఏలను, ఎం.ఎల్.సీలందరినీ పిలవాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు గవర్నరు గారి స్పీచ్ మీద మాట్లాడుతూ రాష్ట్రానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని చాలా క్యాటగారికల్‌గా చెప్పిన తరువాత కూడా ఈ విధంగా సభకు అంతరాయం కలుగచేయడం సమంజం కాదని నేను భావిస్తున్నాను.

(తెలంగాణలోని 6 జిల్లాలు నష్టపోతున్నాయంటూ తెలుగుదేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, అరికెల నర్సారెడ్డి తదితరులు తమ, తమ స్థానాలలో నిలబడి అంతరాయం కలిగించసాగారు)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః ముఖ్యమంత్రి ఏమి చెప్పిండు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్‌ ) ః అధ్యక్షా, ఇది పెద్దల సభ. వాళ్ల భాష చూస్తుంటే ఎలా ఉంది? గౌరవ పద్మరాజు గారు ఏమన్నారంటే.. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారన్నారు. దానికి వాళ్లు 'ఏమి చెప్పిండు' అంటే అది ఏమి భాష ? సభ గౌరవాన్ని కాపాడే విధంగా డిస్కషన్లు జరిగితే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల ః అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తున్నా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి ః అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు వచ్చింది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారూ, నర్సారెడ్డి గారూ, గౌడ్ గారు దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల ః అధ్యక్షా, తెలంగాణలోని 6 జిల్లాలు ఎడారిగా మారబోతున్నాయి.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల ః అధ్యక్షా, వాయిదా తీర్మానాన్ని ఎందుకు అనుమతించలేదు?

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి ః అధ్యక్షా, అఖిల పక్ష సమావేశం పెడతామని కేటాగారికల్‌గా ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ఇంకా అంతకన్నా ఎక్కువ ఏమి చెబుతారు?

శ్రీ పొంగులేటి సుధాకార్ రెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి అనుమానాలను నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. అఖిల పక్ష సమావేశంలో అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చు. ఎల్ఓపీ గారి రిక్వెస్ట్‌ను రూలు 70 క్రింద కన్సిడర్ చేస్తామన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షం కంటే ఎక్కువ ఇంట్రస్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలంగాణలో కాని, మరి ఏ ప్రాంతంలోనైనా మన హక్కులకు భంగం కలిగితే ఈ ప్రభుత్వం బరాబరీ ఎదుర్కొంటుంది. రూలు 70 క్రింద కన్సిడర్ చేస్తామని చెప్పిన తరువాత కూడా అంతరాయం కలుగజేయడం మంచి పద్ధతి కాదు. సభను సజావుగా నడిపించేటట్లు చూడండి.

మిస్టర్ ఛైర్మన్ ః రూలు 70 క్రింద అలౌ చేస్తాను.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, సుధాకర రెడ్డి గారికి మైక్ ఇచ్చారు కాని మాకు మటుకు ఇవ్వరు.

మిస్టర్ ఛైర్మన్ ః వెంకటేశ్వర్లు గారూ.. ముగ్గురికి ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, గంగాధర్ గౌడ్ గారికి ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః అందరూ దయచేసి కూర్చోండి. గంగాధర్ గౌడ్ గారూ..

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల (అసెంబ్లీ) ః అధ్యక్షా, బచావత్ అవార్డు ప్రకారం 60 టిఎంసీల నీటిని మహారాష్ట్ర ప్రభుత్వం వాడుకోవచ్చు. కాని, ఇదివరకే మహారాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రాజెక్టులు నిర్మించి 60 టిఎంసీల నీటిని వాడుకుంటున్నది. ఇప్పుడు మరల 13 ప్రాజెక్టులను నిర్మిస్తోంది కాబట్టి వాటి గురించి చర్చకు అవకాశం ఇవ్వండి. ఎల్ఓపీ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం మీద చర్చకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. నాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః రాజేశ్వరరావు గారు, దయచేసి కూర్చోండి. Now, Question Hour.

## 2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు.

10.20

ప్రశ్న నెం. 6747 (21)

### హైదరాబాదు నగరంలో ఫ్లై-ఓవర్‌ల నిర్మాణం

డా. కె. నాగేశ్వర్, ఎం.ఎల్.సీ.,

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) హైదరాబాదు నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని పూర్తిచేయడంలో జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి;

ఇ) వాటిని పూర్తి చేయడానికి నిర్ణయించిన కాలపరిమితి వివరాలను తెలియజేయండి?

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

అ) అవునండీ.

ఆ) ప్రస్తుతం హెచ్ఎండిఎ పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు, హైదరాబాదులోని కూకట్‌పల్లి వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణాలను చేపడుతున్నది. పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లోని చాలా అంశాలను పూర్తి చేసి, ట్రాఫిక్‌ను అనుమతించడమయింది. 6 ఇంటర్మీడియట్ ర్యాంపులకుగాను 4 ర్యాంపులు పూర్తయ్యాయి. డిఫెన్సు భూమి ద్వారా ఐఆర్ఆర్‌ను వెడల్పు చేయడం అవసరమయినందున 280 మీటర్ల పొడవున లక్ష్మీపురం వద్ద 3వ డౌన్ ర్యాంపు పనులు నిలిచిపోయాయి. రోడ్డు ఓవర్ బ్రిడ్జికు సంబంధించి మొత్తం పొడవు 910 ఆర్ఎంటిఎస్‌గా ఉంది. ఇందులో, 790 ఆర్ఎంటిఎస్ ఇప్పటికే పూర్తయింది. మిగిలిన 120 ఆర్ఎంటిఎస్ పొడవు (రైల్వే భాగం, ఆనుకొనివున్న విస్తీర్ణంలో చేరి వుంది.) రైల్వేల నుండి

డిజైన్ అనుమతుల వల్ల జాప్యం జరిగింది. 2012, ఏప్రిల్‌లో సబ్‌స్ట్రక్చర్ నిర్మాణాలు, సూపర్ స్ట్రక్చర్ నిర్మాణాల డ్రాయింగ్‌లను రైల్వే శాఖ ఆమోదించింది. ఆ ప్రకారంగా రైల్వే భాగంలో హెచ్‌ఎండిఎ పనులను పునఃప్రారంభించింది. పైన పేర్కొన్నవి మినహా జిహెచ్ ఎంసి పరిధిలో ఇతర అసంపూర్ణ ఫ్లైఓవర్లు ఏవీ లేవు.

ఇ) పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేలో ఆరాంఘర్ వద్ద 3వ డౌన్ ర్యాంపు పనులను 2013, జూన్ నాటికి పూర్తిచేయడమవుతుంది. రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులను కూడా 2013, మే నాటికి పూర్తి చేయడమవుతుంది.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః అధ్యక్షా, నల్లగండ్ల దగ్గర ఉన్న ఫ్లైఓవర్ దాదాపు 2 సంవత్సరాలనుండి పూర్తి కాలేదు. పాత నగరంలోని కందికల్ గేటు వద్ద ఉన్న ఫ్లైఓవర్ దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుండి పూర్తి కాలేదు. దీనిని రాజశేఖర రెడ్డి గారు శంఖుస్థాపన చేసిన తరువాత చాలా రోజులకు పనులను మొదలుపెట్టడం జరిగింది. ఉప్పుగూడ వద్ద ప్రతిపాదించిన ఫ్లైఓవర్ పనులను ఇంతవరకు మొదలు పెట్టలేదు. డబీర్‌పురా, చంచల్‌గూడా జైల్ వద్ద ఉన్న ఫ్లైఓవర్లకు మరమ్మతులు కొనసాగుతూనే ఉన్నాయి. కాని, మంత్రి గారు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పైన పేర్కొన్నవి తప్ప మిగతావి ఏవీ కూడా పెండింగ్‌లో లేవని తెలియజేశారు. ఇప్పుడు నేను చెప్పినవి హైదరాబాద్‌లో లేవా? నేను చెప్పింది తప్పా? ఒప్పా? దీనిపై క్లారిఫై చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు) ః అధ్యక్షా, ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని పూర్తి చేయడంలో జాప్యం గురించి ప్రశ్న అడగడం జరిగింది. సమాధానంలో ఫ్లైఓవర్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని గురించి వివరించడం జరిగింది. వాటిని పూర్తి చేయడానికి అయ్యే కాలపరిమితిని కూడా సభ్యులకు తెలియజేయడం జరిగింది. భూసేకరణ సమస్య, ఇతర సాంకేతిక సమస్యల వల్ల కొన్ని ఫ్లైఓవర్ల నిర్మాణానికి కొంత జాప్యం జరిగినా వాటిని పూర్తి చేయడం జరిగింది.

నల్లగండ్ల దగ్గర ఉన్న ఆర్ఓబిని రోడ్లు మరియు భవనాల శాఖ చేస్తున్నది కాబట్టి అది జిహెచ్ఎంసి పరిధిలో కాని, హైమా పరిధిలో కాని లేనందున దానికి సంబంధించిన సమాచారం నా వద్ద లేదు. అలాగే, కందికల్ గేటు నిర్మాణం పూర్తయిన తరువాత ఉప్పుగూడ ఆర్ఓబి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. గేటు నిర్మాణం త్వరగా పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నాము. కందికల్ గేటు నిర్మాణం పూర్తయిన తక్షణమే ఈ ఆర్ఓబి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. డబీర్‌పురా ఆర్ఓబి రెస్టోరేషన్ వర్క్ ప్రొగ్రెస్‌లో ఉంది. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ

చేయడం జరిగింది. దానిని వెంటనే పూర్తి చేసి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నేను అడిగిన దానికి మంత్రి గారు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పైన పేర్కొన్నవి కాకుండా ఇంకా ఏమీ లేవు అని అన్నారు. ఇప్పుడు మరల అన్నీ ఉన్నాయని చెబుతున్నారు.

రెండవది, మేము ఒక ప్రశ్న అడిగితే అది మంత్రి గారిని వ్యక్తి గతంగా అడిగినట్లా లేక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగినట్లా? దీనిపై క్లారిఫై చేయాలని తమరిని కోరుతున్నాను. నల్లగండ్ల ఆర్‌ఓబి ఆర్ అండ్ బి పరిధిలో ఉంది కనుక జిహెచ్‌ఎంసీ పరిధిలో లేదని అంటున్నారు. ఏ శాఖ పరిధిలోకి వస్తుందనేది మాకనవసరం. మేము కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. వీళ్లిద్దరు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన మంత్రులా? రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మంత్రి వర్గానికి సమిష్టి బాధ్యత ఉంటుంది. ఉండదని మీరు రూలింగ్ ఇవ్వండి. నేను కూర్చుంటాను. మేము అడిగిన ప్రతి ప్రశ్నకు మంత్రులు ఇలాగే సమాధానం చెబుతున్నారు. ఒక మంత్రిని ప్రశ్న అడిగితే దానికి సంబంధించిన సమాచారాన్ని ఇతర మంత్రిత్వ శాఖల నుండి తెప్పించుకొని సభకు ఇవ్వాలి. ఇవ్వక్కరలేదని మీరు తెలియజేస్తే నేను కూర్చుంటాను. కందికల్ గేటు దగ్గర ప్రారంభమైన ఆర్‌ఓబి ఒకటిన్న సంవత్సరాల నుండి పూర్తి కాలేదు. ఉప్పుగూడ దగ్గర పనులను అసలే ప్రారంభించలేదు. ఇవ్వన్నీ ఉండగా పైన పేర్కొన్నవి తప్ప మిగతావి ఏవీ పెండింగ్‌లో లేవంటే సభను తప్పు దోవ పట్టించినట్లా? కాదా? ఇది సభ హక్కుల ఉల్లంఘన క్రిందకు రాదా? దీని గురించి చెప్పండి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ ః ఆర్థిక శాఖ మంత్రి గారు, చెప్పండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, రూలింగ్ ఇవ్వమని తమను అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, పెద్దలు నాగేశ్వర్ గారు పురపాలక శాఖను ప్రశ్న అడిగారు. రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించిన ఫ్లైఓవర్ గురించి పురపాలక శాఖ దగ్గర సమాచారం ఎందుకు ఉంటుంది? డా. నాగేశ్వర్ గారు చెప్పేది ఏమిటంటే.. మేము అడిగింది కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖను కాదంటున్నారు. నాగేశ్వర్ గారు చాలా సీనియర్ సభ్యులు. ఆయన చాలా తెలివైన వాడినని అనుకుంటున్నారు. ఆయన ప్రశ్నను అడిగేటప్పుడే కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం సమాధానం చెప్పాలని అడిగి ఉంటే– హైదరాబాద్‌లో ఉన్న అన్ని ఫ్లైఓవర్ల గురించి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పే అవకాశం ఉంటుంది. పురపాలక శాఖను అడిగి ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన సమాచారం చెప్పమంటే సదరు సమాచారం పురపాలక శాఖ దగ్గర

ఎందుకుంటుంది? పురపాలక శాఖ మంత్రి గారు వారి వద్ద ఉన్న సమాచారం మేరకు చెపుతారు. కాని, ఇతర శాఖల గురించి మీరు చెప్పకూడదా, ఇది కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కాదా అంటే ఏమి సమాధానం చెబుతారు. స్పెసిఫిక్‌గా ప్రశ్నను అడిగితే సమాధానం చెప్పడానికి మంత్రిగారు సిద్దంగా ఉన్నారు. కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని అడగాలనుకుంటే ఏ శాఖ పరిధిలో ఏమున్నదో తెలుసుకొని అడగమనండి. సమాధానం చెప్పడానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుంది. ఒక మంత్రిని అడిగి ఇంకొక మంత్రిత్వ శాఖ గురించి సమాధానం చెప్పమంటే చెప్పడానికి మా దగ్గర సమాచారం ఉండదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో అని అడిగాను కాని జిహెచ్ఎంసి పరిధిలో అని అడగలేదు. నేను తెలివితక్కువ వాడినై అడగలేదు. నాకు కూడా కొద్దిగా తెలివి ఉన్నదనుకుంటున్నాను. నేను హైదరాబాద్ నగరంలో అని అడిగాను. రెండు మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ప్రశ్న ఉంటే ఏమి చేయాలో మీరే రూలింగ్ ఇవ్వండి. నాకు తెలిసినంతవరకు పార్లమెంటరీ ప్రొసీజర్ ప్రకారం Inter ministirial relaltionship ఉన్న ప్రశ్నలుంటే ఏ మంత్రి గారిని సమాధానం అడిగితే ఆయనే మిగతా మంత్రిత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తెప్పించుకొని ఇవ్వాలని నేను చదివాను. దీనిపై మీరే రూలింగ్ ఇవ్వండి. మంత్రి గారు కాదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, నేను కూడా ఛైర్‌ను అడ్రస్ చేస్తూ చెబుతున్నాను. మీరు ఏ శాఖను అడ్రస్ చేస్తూ ప్రశ్న పంపిస్తే ఆ శాఖకు చెందిన మంత్రి గారు సమాచారం ఇవ్వడానికి సిద్దంగా ఉంటారని తెలియజేస్తున్నాను. అంతేకాని, మొత్తం హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆర్ అండ్ బి., రైల్వేస్, పంచాయితీరాజ్ మొదలైన వాటికి సంబంధించి ఒకే సమగ్రమైన సమాచారం / సమాధానం చెప్పాలంటే ప్రభుత్వానికి వీలు కాదు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఫ్లైఓవర్ల గురించి అడిగారు కాబట్టి మీరు మున్సిపల్ శాఖ మంత్రిగారికి ప్రశ్నను పంపించారు. అప్పుడు ఆయన పరిధిలో ఉన్న వాటి గురించి చెప్తారా లేక ఆర్ అండ్ బి శాఖ పరిధిలో ఉన్న వాటి గురించి కూడా చెబుతారా? అధ్యక్షా మీరే చెప్పండి. సభ్యులు ఏ శాఖకు సంబంధించి ప్రశ్నను అడిగితే ఆ శాఖ పరిధిలో ఉన్నంతవరకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని మీకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ప్రశ్నను అడిగే విధానాన్ని బట్టి ప్రభుత్వం స్పందిస్తుంది. ఇటువంటి మల్టిపుల్ ప్రశ్నలను సభ్యులు అడిగినప్పుడు ప్రభుత్వాన్ని కూడా ఫలానా శాఖలన్నీ కలిపి సమాధానం ఇవ్వమని చెపితే తప్పకుండా సమాచారం మొత్తాన్ని తీసుకువచ్చి సభ ముందు పెడతామని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నేను కందికల్ గేటు గురించి, ఉప్పుగూడ గురించి అడిగాను. రూలింగ్ ఇవ్వమని తమరిని అడుగుతున్నాను.

10.30am

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ దయచేసి కూర్చోండి.

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్) ః అధ్యక్షా, నాగేశ్వర్ గారు వేసిన ప్రశ్న కందికల్ గేటు గురించి చెప్పాలంటే – అది సిటీలో ఉన్న బాటిల్ నెక్ ప్రాంతం. అక్కడ రైల్వే క్రాసింగ్ వల్ల కూడా అనేకమంది చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. మనం దానిని అనవసరంగా వివాదాస్పదంగా మాట్లాడుకోకుండా ప్రభుత్వానికి సమాచారం కొరకు వేసిన ప్రశ్నపై సంబంధిత మంత్రి మరియు ఆర్థిక శాఖా మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే ఆ గేటు గురించి డిలే ఎందుకయిందంటే – డా. వై. యస్. రాజశేఖర రెడ్డి గారు శంకుస్థాపన చేసిన తరువాత రైల్వే శాఖ నుండి క్లియరెన్సు రావడానికి సంవత్సరం సమయం పట్టింది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కాబట్టి ముఖ్యమంత్రిగారే స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. కేంద్రప్రభుత్వం నుండి అనుమతి తీసుకుని వచ్చి రైల్వే శాఖ వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధపడింది. అందుకని ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి, కందికల్ గేటు గురించి కూడా ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి, ఈ విషయాన్ని నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః ఉప్పు గూడ ఫ్లైఓవర్ గురించి చెప్పలేదు సార్.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, నగరంలో జనాభా విపరీతంగా పెరిగింది. చార్మినార్ చౌరాస్తా వద్ద ఫ్లైఓవర్ యొక్క అవసరం ఎంతైనా ఉన్నది. ఖైరతాబాదు వద్ద రెండుమూడు సార్లు సిగ్నల్స్ పడితే తప్ప క్లియర్ కానటువంటి పరిస్థితి నెలకొని ఉన్నది. అక్కడ కూడా ఫ్లై ఓవర్ అవసరమున్నదని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః గౌరవ మంత్రిగారు మా శాఖ పరిధిలో పెండింగ్‌లో లేవని అన్నారు. దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, మా శాఖకు సంబంధించిన సమాచారం ప్రకారం పెండింగ్‌లో లేవని సమాధానం చెప్పడం జరిగింది. మా శాఖ పరిధిలోకి రాని సమాచారాన్ని పదే పదే అడుగుతూ, ఇందులో రాజకీయ కోణాన్ని, విజ్ఞతా కోణాన్ని చూపిస్తే మేము చేయగలిగేది ఏమీ లేదు. తమరు ఏ రకమైన రూలింగ్ ఇస్తారో, దానికి మేము కట్టుబడి ఉంటాము. ఉన్న సమాచారాన్ని అడిగితే చెప్పగలుగుతాము. కందికల్ ఆర్ ఓ బి (రోడ్డు ఓవర్ బ్రిడ్జి) పనులు జరుగుతున్నందువల్ల ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుంది కాబట్టి, అది పూర్తయినవెంటనే ఉప్పుగూడ ఆర్ ఓ బి మొదలు పెట్టడం జరుగుతుంది. ప్రస్తుతం ట్రాఫిక్ డైవర్షన్ కోసం ఈ కార్యక్రమాన్ని ఆపివేయడం జరిగింది.

డా. కె. నాగేశ్వర్ ః ఇందులో రాజకీయ కోణం ఏముంది అధ్యక్షా? మరి ఇప్పుడు సమాచారం ఎక్కడనుండి వచ్చింది?

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః వారు ఫ్లై ఓవర్ల గురించి అడిగారు. అయినప్పటికీ సమాచారం పూర్తి స్థాయిలో ఉండాలి కాబట్టి ట్రాఫిక్ గురించిన అవాంతరాలను తొలగించడానికి అందరి సహకారం ఉండాలనే ఉద్దేశ్యంతో ఇంత వివరంగా సమాధానం ఇవ్వడం జరుగుతోంది. కందికల్ గేటు గురించి సహచర మంత్రి శ్రీ దానం నాగేందర్ తెలిపిన సమాచారం వాస్తవం. భూ సేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్, స్ట్రక్చరల్ షిఫ్టింగ్ వంటి అనేక సమస్యల మీద గత కొద్ది కాలంగా ఉన్నటువంటి అవరోధాలను అధిగమించడం జరుగుతున్నది. అవి పూర్తయిన వెంటనే పని మొదలు పెట్టడానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. అయితే, అక్కడ ఉన్న మతపరమైన కట్టడాలకు సంబంధించి కొద్దిగా సమస్యలు ఉన్నాయి. వారందరితో మాట్లాడుతున్నాము. ప్రజలందరి సహకారంతో ఒక్కొక్క సమస్యను అధిగమించడం జరుగుతున్నది కాబట్టి, త్వరలోనే పనిని మొదలు పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, కె. నాగేశ్వర్ గారు అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు కాబట్టి, దయచేసి నగరంలో ఉన్నటువంటి ఫ్లై ఓవర్ల మీద, ట్రాఫిక్ మీద రెండింటిని కలిపి షార్ట్ డిస్కషన్ కింద మార్చాలని కోరుతున్నాము. ఆ విధంగా చేస్తే దాని మీద సుదీర్ఘమైన చర్చ జరగడానికి ఆస్కారముంటుంది. అప్పుడు ఆర్ అండ్ బి శాఖ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ, పోలీసు శాఖ, ట్రాన్స్‌పోర్టు శాఖ వారు ఉంటారు కనుక నగరంలో ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉన్నందున ఈ సమస్యను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. దయచేసి అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః అలాగే.

## గోదాములు శీతల గిడ్డంగుల నిర్మాణం

ప్రశ్న నెం. 6815 (22)

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఎ&యుడి) జి.ఓ.ఎం ఎస్.నెం. 420 ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) గ్రోత్ కారిడార్‌లో గిడ్డంగులు, శీతల గిడ్డంగి యూనిట్లు, గోదాముల నిర్మాణానికి అనుమతిస్తూ నియమావళిని సవరించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ విధి విధానాలేమిటి ?

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

అ) అవునండీ.

ఆ) 08-11-2012 తేదీగల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి (ఐ2) శాఖ జి.ఓ.ఎం ఎస్.నెం.
420 ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు ప్రత్యేక అభివృద్ధి నిబంధనకు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి జోనులో "గిడ్డంగి" అనే పదాన్ని తగురీతిగా తొలగిస్తూ, సంవిధాయక వినియోగాలకు సంబంధించి
అనుమతించదగు గడిలో ఆ పదాన్ని చేరుస్తూ ప్రభుత్వం 09-07-2008 తేదీగల మునిసిపలు
పరిపాలన, పట్టణాభివృద్ధి (ఐ2) శాఖ జి.ఓ.ఎం ఎస్.నెం. 470 కి ఒక సవరణను జారీ చేసింది. ఇతర రెగ్యులర్ దరఖాస్తులతో సమానంగా 2012, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమావళిననుసరించి గిడ్డంగి నిర్మాణానికి సంబంధించిన భవన నిర్మాణ అనుమతి దరఖాస్తులను కూడా పరిశీలించడమవుతున్నది.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్) ః ఔటర్ రింగ్ రోడ్డు గురించి అక్కడ ఉన్న పేద రైతుల భూములు చాలా పోయాయి. ప్రభుత్వం వారు పెద్ద మనసుతో వారికి శీతల గిడ్డంగులు వంటి వాటిని అనుమతిస్తూ ఆ విధంగానైనా పేద రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 470 కి సవరణ కొరకు జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 420ని జారీ చేయడం జరిగింది. కోల్డ్ సోరేజి వంటి వేర్ హౌసింగ్స్‌ను అనుమతించడం జరిగింది. ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వచ్చిన తరువాత వాటిన పరిశీలించి, వాటిని మళ్లీ ప్రజల ముందు పెట్టడం జరిగింది. అందుకు సంబంధించి ఎవరూ కూడా ఎటువంటి అభ్యంతరాలను తెలుపలేదు. కాబట్టి దానిని అందరూ ఆమోదించినట్లుగా భావించి జి.వో.ఎం.ఎస్. నెం 420 ద్వారా సవరణ చేసి శీతల గిడ్డంగులకు అనుమతివ్వడం జరిగింది.

10.40 PM

**చిత్రాల సెన్సారింగుకు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు**

ప్రశ్న నెం. 6708 (23)

సర్వశ్రీ గుండుమల తిప్పేస్వామి, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, కనుకుల జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇటీవల విడుదలైన కొన్ని చలనచిత్రాలపై ప్రజలు తమ ఆగ్రహాన్ని, నిరసనను వ్యక్తపరిచారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి; వివిధ చలనచిత్రాలను సెన్సార్ చేయడానికి సంబంధించిన రాష్ట్రప్రభుత్వ నియమావళి వివరాలు ఏమిటి?

**సమాధానం**

**గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగారు (శ్రీమతి డి.కె. అరుణ) :**

అ) అవునండీ. రెండు తెలుగు చలనచిత్రాలు అంటే ; "ఎ ఉమన్ ఇన్ బ్రాహ్మణిజం", "దేనికైనా రెడీ" లోని కొన్ని దృశ్యాలు / సంభాషణల ధృవీకరణపై కొన్ని వర్గాలు, వ్యక్తుల నుండి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

ఆ) చలనచిత్రాలలోని అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేసి, 10-11-2012 తేదీకి ముందే ప్రభుత్వానికి వారి నివేదికలను సమర్పించడానికి ఈ క్రింది వివరించినట్లుగా ప్రభుత్వం రెండు కమీటీలను నియమించింది.

1. "ఎ ఉమన్ ఇన్ బ్రాహ్మణిజం" చలనచిత్రాన్ని పరిశీలించడానికిగాను 03-11-2012 తేదీగల హోం శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం.2008.

2. "దేనికైనా రెడీ" చలనచిత్రాన్ని పరిశీలించడానికి గాను 07-11-2012 తేదీగల హోంశాఖ జి.ఓ.ఆర్‌టి.నెం.2056.

మొదటి కమిటీ "ఎ ఉమన్ ఇన్ బ్రాహ్మణిజం" చలనచిత్రాన్ని చూసి, సాధారణ ప్రజానీకానికి ప్రదర్శించడం కోసం ఈ సినిమాను అనుమతించకూడదని, శక్తివంతమైన, సృజనాత్మక మాధ్యమాన్ని ఈ సినిమా పూర్తిగా దుర్వినియోగం చేసి, సినిమాలకు వెళ్లే ప్రజల బలహీనతలను నగదు చేసుకోవడంలో మాత్రమే దృష్టి సారించిదని పేర్కొంటూ 07-11-2012 తేదీన తమ నివేదికను సమర్పించింది.

కాగా, ప్రభుత్వం 03-11-2012 తేదీగల జి.ఓ.ఆర్‌టి.నెం.2008ను జారీ చేయడం అధికారపరిధిలో లేదని, చట్టవిరుద్ధమైనదని ప్రకటించవలసిందిగా మనవి చేస్తూ ఎ ఉమన్ ఇన్ బ్రాహ్మణిజం నిర్మాత శ్రీ టి. గంగాధర్ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 2012 లో డబ్ల్యుపి.నెం.34724 ను దాఖలు చేశారు. ఆ ప్రకారంగా, గౌరవ హైకోర్టు 09-11-2012 తేదీగల తమ ఉత్తరువు ద్వారా రెండు జి.ఓ.లపై మధ్యకాలిక నిలుపుదలను మంజూరు చేసింది. అందువల్ల రెండవ కమిటీ దేనికైనా రెడీ చలనచిత్రంపై తమ నివేదికను సమర్పించలేదు.

అంతేకాక, చలనచిత్రాల ధృవీకరణ కేంద్ర ప్రభుత్వ అంశం అయినందున రాష్ట్ర పరిధిలో చలనచిత్రాల ధృవీకరణకు సంబంధించి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ నియమాలు ఏవీలేవని తెలియజేయడమయింది. 1952, సినిమాటోగ్రఫీ చట్టం, ఆ చట్టం క్రింద చేసిన నియమావళిననుసరించి, కొత్తఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ఇన్‌ఫర్మేషన్ & బ్రాడ్ కాస్టింగ్ మంత్రిత్వ శాఖ నియంత్రణలో పనిచేస్తున్న కేంద్ర చలనచిత్ర ధృవీకరణ మండలి ప్రజా ప్రదర్శనకు సంబంధించిన చలనచిత్రాల ధృవీకరణకు సమర్ధ అధికార వర్గంగా ఉంటుంది. ఈ చట్టం భారతదేశం అంతటా ఏకరీతిగా వర్తిస్తుంది. ఈ ధృవపత్రం భారతదేశం అంతటా కూడా చెల్లుబాటులో ఉంటుంది.

ఇటువంటి సమస్యలు భవిష్యత్తులో తలెత్తకుండా ఉండడానికిగాను, ఈ క్రింది నియమ నిబంధనలు అమలు చేయగలమని రాష్ట్ర ప్రభుత్వం కోరిన మీదట కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు హామీ ఇవ్వడం జరిగింది. స్త్రీలను హేయంగా చిత్రీకరించే సినిమాలకు 'ఎ' సర్టిఫికెట్‌ను నిరాకరించడం, రేప్ దృశ్యాలను, రెచ్చగొట్టే ఇతర దృశ్యాలను నిరోధించడం, స్త్రీల మీద, పిల్లలమీద హింసకు సంబంధించినటువంటి దృశ్యాలు, సంభాషణలను నిరోధించడం, రాజకీయంగా అనైతిక దృశ్యాలను, సంభాషణలను తొలగించడం, ప్రాంతీయ విభేదాలను, భావోద్వేగాలను, మతోద్వేగాలను రెచ్చగొట్టే సంభాషణలను తొలగించడం. పై విషయంలో కఠినంగా వ్యవహరించగలమని సెన్సార్‌బోర్డు వారు తెలియజేయడం జరిగింది.

శ్రీ గుండుమల తిప్పే స్వామి (అసెంబ్లీ) : అధ్యక్షా, నేడు కొంతమంది స్వార్థపూరిత నిర్మాతల ఆలోచనలతో నిర్మాణమైన చలనచిత్రాలవల్ల ఈ సమాజంపై దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయి. దీనిని పర్యవేక్షించే సెన్సార్ బోర్డు విఫలమవడం వల్లనే ' ఎ ఉమెన్ ఇన్ బ్రాహ్మణిజం, దేనికైనా రెడీ' అనే చిత్రాలద్వారా శాంతిభద్రతల సమస్య వచ్చింది. సెన్సార్ బోర్డులో నియమింపబడిన సభ్యులు విలువలతో కూడినటువంటి చలనచిత్రాలనే రిలీజ్ చేయడానికి అనుమతినివ్వాలని, అశ్లీల చిత్రాలు రిలీజ్ కాకుండా చూసినట్లయితే తద్వారా సమాజానికి కూడా మేలు జరుగుతుంది. సెన్సార్ బోర్డులో కూడా క్వాలిఫైడ్ సభ్యులనే నియమించాలి. సినిమా రిలీజయ్యాక సమాజంలో వ్యతిరేకత వచ్చినపుడు అనుమతి ఇచ్చిన ఆ సెన్సార్ బోర్డుపై తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల (అసెంబ్లీ): అధ్యక్షా, సెన్సార్ బోర్డు కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్న ఇన్‌ఫర్మేషన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ పరిధిలో ఉంది. కాకపోతే, చిత్రాలకు సర్టిఫికెట్ ఇచ్చే బాధ్యత మాత్రం సెన్సార్ బోర్డులో ఉన్న సభ్యులపై ఉంది. ఆ సెన్సార్ బోర్డు సభ్యులను నియమించడానికి కావలసిన సిఫార్సులు చేసేది రాష్ట్ర ప్రభుత్వం. ఈ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన వారికి రాజకీయ పునరావాసంగా ఈ కార్యక్రమం ఉన్నది తప్ప సినిమాల పట్ల అవగాహన, సామాజిక స్పృహ ఉన్న వారిని సభ్యులుగా వేయడం లేదు.

MR. CHAIRMAN: What is that you are going to ask?

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల (అసెంబ్లీ) : అధ్యక్షా, నేను అడిగేది, సామాజిక స్పృహ ఉండి, చలనచిత్ర మాధ్యమం మీద అవగాహన ఉన్నటువంటి వారిని సెన్సార్‌బోర్డు సభ్యులుగా నియమించడం వల్ల ఉపయోగం ఉంటుంది. లేకపోతే ప్రాంతాల పేరుతో, కులాల పేరుతో, కులనామధేయాలు వాడుతూ అనేక రకాలైన చలనచిత్రాలు వస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేటటువంటి సిఫార్సు ఖచ్చితంగా ఉండాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (ఖమ్మం, వరంగల్, నల్గొండ) : అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో సెన్సార్‌కు సంబంధించినటువంటి నిబంధనలున్నాయి. వారు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించారు. 'దేనికైనా రెడీ' అనే సినిమాలో అభ్యంతరకరమైన సన్నివేశాలున్నాయని బ్రాహ్మణ యువకులు మోటర్‌సైకిళ్లపై ఆయన ఇంటికి వెళ్లడానికి ప్రయత్నిస్తే ఛేజ్ చేసి చాలా పెద్ద పెద్ద లాఠీలతో వారిని విపరీతంగా కొట్టారు. మన ఇళ్లల్లో కూడా అటువంటి లాఠీలు ఉండవు. ఆ లాఠీలతో వారిపై దాడిచేశాక ప్రభుత్వమయినా అతనిపై చర్య తీసుకోవచ్చు కదా! సినిమా సంగతి దేవుడెరుగు, వారిపై క్రిమినల్ యాక్షన్ తీసుకున్నారు, దాని గురించి చెప్పమనండి. అలాంటివి ఎలా టాలెరేట్ చేస్తారు? రాష్ట్ర వ్యాప్తంగా చాలా సీరియస్ ధర్నాలు జరిగాయి. నేను కూడా అరడజను ధర్నాలకు అటెండ్ అయ్యాను. ప్రభుత్వ పరంగా ఆ రకంగా దాడిచేసిన వ్యక్తులపై ఏ రకమైన చర్యలను తీసుకున్నారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. హోర్డింగ్‌లు ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా ఉన్నాయి. సెన్సార్ నియమనిబంధనలకు మన రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఒక కంట్రోలింగ్ ఏజెన్సీ పబ్లిక్ ఇంటెరెస్ట్‌లో తప్పనిసరిగా ఉండాలి. ఈ అంశం, కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ, శాంతిభద్రతలన్నీ రాష్ట్రప్రభుత్వానికి చెందినవి కాబట్టి సమాజంపై దుష్ప్రభావం పడకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవలసిందిగా ఈ సభ ద్వారా రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, నేను 1982-83 వ సంవత్సరంలో 'విముక్తికోసం' అనే సినిమాను విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో నిర్మించాను. ఆ సినిమాకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత అవార్డును కూడా ప్రధానం చేసింది. హైదరాబాదులోని లాల్‌బహదూర్ స్టేడియంలో స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు, మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ శ్రీ నీలం సంజీవరెడ్డిగారి సమక్షంలో ఒక నిర్మాతగా నేను జాతీయ సమైక్యత అవార్డును అందుకున్నాను. ఆ సినిమాలో కొన్ని డైలాగులను కూడా నేను వ్రాయడం జరిగింది.

10.50am

సినిమా రంగంలో నాకు ప్రవేశం ఉంది కనుక, సరోజిని నాయుడు గారి పేరు మీద ఇచ్చేటువంటి "జాతీయ సమక్యతా అవార్డు" ను 1983లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్వర్గశ్రీ గౌరవ నందమూరి తారక రామారావు గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. 1983 నుండి 1987 వరకు దాదాపు నాలుగు సంవత్సరాలు సినిమా రంగంలో పని చేసిన వ్యక్తిగా అదేవిధంగా Hyderabad Film Chamber of Commerce, General Secretary గా పని చేశాను. చాణక్యుడు మహిళల గురించి ఒక విషయం చెబుతూ, "ఏ దేశంలోనైతే మహిళలకు అవమానం జరుగుతుందో ఆ దేశంలో పాలకులకు నష్టం జరిగి తీరుతుంది" అని చెప్పారు. రామానంద తీర్థ కూడా ఒక విషయం చెప్పడం జరిగింది. "ఏ కుటుంబంలో,

ఏ దేశంలో, ఏ వ్యవస్థలో స్త్రీలు గౌరవించబడుతారో, ఆ వ్యవస్థలో, ఆ దేశంలో, ఆ కుటుంబంలో భగవంతుని యొక్క ఆశీర్వాదం, సుఖ శాంతులు" ఉంటాయని చెప్పారు. ఈరోజు మన రాష్ట్రంలో విడుదలవుతున్న సినిమాల తీరును చూస్తే, "దేనికైనా రడీ" ఎంత అవమానకరమైన టైటిల్ అధ్యక్షా. అసలు సెన్సార్ బోర్డు సభ్యులకు సామాజిక స్పృహ, జ్ఞానము, అనుభవం, విలువలు ఉన్నాయా? ఏ రకంగా ఇలాంటి సినిమాలు విడుదల చేస్తున్నారు. కనుక సినిమా సెన్సార్ బోర్డు ఉన్నప్పటికీ ఒక "నైతిక విలువల కమిటీ" వేయాలి అధ్యక్షా. తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు సంక్రమించేది ఆస్తి, ధనం అవుతుంది. కాని కాలం ద్వారా పిల్లలకు సంక్రమించేది సంస్కృతి, నాగరికతా, సంప్రదాయాలు. సంస్కృతి, సాంప్రదాయాలు దెబ్బతింటే మొత్తం వ్యవస్థనే కుప్పకూలి పోతుంది. కనుకనే ప్రత్యమ్నాయంగా ఒక "నైతిక విలువల కమిటీ" వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే సంబంధిత సమాచార మంత్రిగా మహిళ గారు ఉన్నారు. సినిమాలలో మహిళల మీద అసభ్య పదాలు, హోర్డింగ్‌లలో చూస్తే ప్రమాదాలు జరుగుతుండడం ఇలా మహిళలకు ఇంత ఘోర అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటే ఎలా?

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల) : అధ్యక్షా, సినిమాలను సెన్సార్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి అధికారాలు లేవని చెప్పడం జరిగింది. కాంట్రవర్షియల్ సినిమాలు కొన్ని రావడం, స్త్రీల పట్ల గాని మిగతా కొన్ని అంశాల పట్ల కొన్ని కాంట్రవర్షీస్ రావడం వల్ల సెన్సార్ కమిటీ వారితో కూడా మాట్లాడటం జరిగింది. మాట్లాడిన సంధర్భంగా ఇంతకు ముందు కొన్ని విషయాలు మీకు చదివి వినిపించిన వాటి మీద వారు హామీ ఇవ్వడం జరిగింది. ఒకప్పుడు సినిమా అంటే కొంత ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఉండేది. ఇప్పుడు ఎవరి ఇంట్రెస్టుతో వారు తీయడం వల్ల రాజకీయంగా కాంట్రవర్షీస్ వచ్చే పరిస్థితి వచ్చింది. దానికి సంబంధించి సెన్సార్ బోర్డు సభ్యులు నియామకంపై సభ్యులు ఏదైతే మాట్లాడారో ఆ సభ్యులను నియమించే పరిధి కూడా మన దగ్గర లేదు. కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ ఆ యొక్క సభ్యులను నియమిస్తుంది. ఇకముందు రాష్ట్రం నుండి కమిటీ సభ్యులను తీసుకునే సమయంలో వారి యొక్క బయోడాటాని, తెప్పించుకొని ఆ సభ్యులకు అవకాశమివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. కాంట్రవర్షియల్ సినిమాల మీద గాని, కొన్ని సినిమా పేర్లు కూడా కాంట్రవర్షియల్‌గా వస్తున్న సందర్భం గాని అటువంటి వాటినన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కేంద్ర సమాచార శాఖను లేఖ ద్వారా కోరడం జరిగింది.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) : ప్రతి దానికి మనము కేంద్ర ప్రభుత్వ అనుమతి అంటున్నాము గాని, ఇండ్లలోని సీరియల్స్ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఈరోజు మనము ప్రతి రోడ్డు పైన అర్ధ నగ్నంగా ఉన్నటువంటి హోర్డింగ్‌లు గాని, పోస్టర్లు గాని తొలగించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అలాగే స్టేట్ యాక్ట్ తీసుకురావడానికి ఏమైనా అవకాశం ఉన్నదా? అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. సుధాకర్ బాబు (అసెంబ్లీ) ః సమాజంలో జరుగుతున్న అన్ని విషయాల గురించి చర్చించారు, గాని రాయలసీమ వారిని సినిమాలలో రాక్షసులుగా, వందల మంది తలకాయలు నరుకుతున్నట్లుగా చూపిస్తున్నారు. అవి కూడా సినిమాల్లో లేకుండా చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ ః ప్రాంతాలకు సంబంధించిన విభేదాలను గాని, మతోద్రేకాలను గాని, భావోద్రేకాలను గాని రెచ్చగొట్టేటువంటి సంభాషణ లేకుండా చూడడం జరుగుతోందని ఇదివరకే సభ్యులకు చెప్పడం జరిగింది. హోర్డింగ్స్ గురించి కూడా మున్సిపల్ అధికారులతో మరియు పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి, దానికి సంబంధించిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది.

**త్రిభాషా సూత్రాన్ని అమలు చేయుట**

ప్రశ్న నెం. 6763 (24)

సర్వశ్రీ అల్తాఫ్ హైదర్ రజ్వీ, సయ్యద్ అమీనుల్ హాసన్ జాఫ్రీ, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రత్యేకించి ఉర్దూ కోసం మాత్రమే ఒక అధికార భాషా సంఘాన్ని తగురీతిగా ఏర్పాటు చేస్తూ, రెండవ అధికార భాషగా ఉర్దూతో త్రిభాష సూత్రాన్ని అమలుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ విషయంలో నియుక్తులైన సిబ్బంది గణాంకాలతోపాటు రెండవ అధికార భాషగా ఉర్దూను ప్రకటించిన జిల్లాల వివరాలేమిటి?

**(గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున) గౌరవనీయులైన వ్యవసాయ మరియు వ్యవసాయ టెక్నాలజి మిషన్ మంత్రిగారు (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ) ః**

అ) లేదండీ.

అయితే, 1966, ఆంధ్రప్రదేశ్ అధికార భాష చట్టంలోని 5 (1) విభాగం క్రింద ఏర్పాటైన అధికార భాషా సంఘం రాష్ట్రంలోని 15 జిల్లాలలో ఉర్దూను రెండవ అధికార భాషగా అమలుపరచడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకుంటున్నది.

ఆ) హైదరాబాదు, కర్నూలు, కడప, నిజామాబాదు, అనంతపూర్, రంగారెడ్డి, మెదక్, గుంటూరు, ఆదిలాబాద్, చిత్తూరు, మహబూబ్‌నగర్, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నల్గొండ వంటి 15

జిల్లాలలో ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించడమయింది. ఒక టైపిస్టు పదవిని ఉర్దూ టైపిస్టుగాను, ఒక సీనియరు అసిస్టెంటు పదవిని జూనియరు ట్రాన్స్‌లేటరుగాను మార్చటానికి పై జిల్లాల కలెక్టర్లకు అధికారమివ్వడమయింది. అర్హత కలిగిన ఉర్దూ సిబ్బందితో పదవులను భర్తీ చేయడం కోసం జిల్లా కలెక్టర్లను వత్తిడి చేయడమవుతున్నది.

ఉ11.00 పిజెఎల్

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! تقریباً اسکولوں میں اردو زبان کو اہمیت نہیں دی جا رہی ہے، خاص طور پر ان لوگوں کو جو گلف میں ہیں یا پھر باہر ہیں، جو بچوں کو پڑھا رہے ہیں، اور پھر بیچ پڑھائی کے دوران اگر ان کو یہاں آنا پڑتا ہے، تو یہاں پر ان کو بہت پریشانی ہوتی ہے، کیونکہ ان کو تلگو پڑھنا لازمی ہوتا ہے۔ تو ایسے لوگوں کے لئے Implementation of Three Language Formula ہے، جس میں ان کو اردو بطور دوسری سرکاری زبان پڑھنے کا موقع دیا جانا چاہئے، اور جو شروع سے تلگو نہیں پڑھتے، خصوصاً این آر آئیز، ان کو بہت مشکل ہوتی ہے، اس میں دوسری چیز، اردو، دوسری سرکاری زبان کے سلسلہ میں پندرہ اضلاع کی نشان دہی کی گئی۔ اس کے بعد آپ یہاں پر کہہ رہے ہیں کہ ڈسٹرکٹ کلکٹروں کو بھی ہدایت دی جا چکی ہے کہ سینیر اسسٹنٹس اور جونیر ٹرانسلیٹرس کے پوسٹس اردو میڈیم یا اردو پڑھنے والوں کو دئے جائیں گے۔ آندھرا پردیش میں کتنے ایسے اضلاع ہیں جہاں پر اس پر عمل آوری ہوئی؟ Implementation اور monitoring تو بالکل نہیں ہے صاحب۔ جہاں تک اردو ٹیچرس کی جائیدادوں کا سوال ہے، تو ان کو پُر نہیں کیا جا رہا ہے۔ پورے آندھرا پردیش میں اس کی کئی جائیدادیں خالی ہیں۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! دوسری چیز یہ ہے کہ اس کو de-reserve نہیں کیا جارہا ہے۔ اس میں SCs/STs/BCs کے لئے جو reservation ہوتا ہے، اس میں اردو لکھنے، پڑھنے اور سمجھنے والے نہیں ہوتے، تو ان جائیدادوں کو ہمیشہ سے de-reserve کرکے اردو بولنے والوں کو یہ posts دئے جاتے تھے۔ صاحب! اب یہ نہیں کیا جارہا ہے۔ اردو کے ساتھ جو ناانصافی ہورہی ہے، اس کی سب سے بڑی مثال آج میں آپ کو بتاتا ہوں۔ ہم جب بھی آپ سے اردو میں سوال کرتے ہیں۔۔۔آج آرٹی آئی کے تحت آپ اردو میں درخواست نہیں دے سکتے، اردو میں آرٹی آئی سے آپ کو جواب نہیں ملتا۔ صاحب! کلکٹر لیول پر آپ کسی بھی سرکاری دفتر میں جائیں، اردو میں کوئی درخواست نہیں لی جاتی، اور آپ کو کوئی جواب نہیں دیا جاتا۔ سب سے حیرت کی بات یہ ہے کہ آج 6 سال سے میں یہاں پر ممبر ہوں، اردو میں نہ translator ہے اور نہ ہی interpreter ہے۔ آج ہم سی ایم صاحب سے اردو میں سوال کرتے ہیں اور ہمیں جواب تلگو میں مل رہا ہے، اور وہ بھی دوسرے منسٹر صاحب دے رہے ہیں۔ تو اس چیز سے اندازہ لگائیے کہ ریاست میں اردو کی کیا حالت ہوچکی ہے۔ کیا اردو پڑھنے اور بولنے والوں کو برابر کے حقوق نہیں ہیں؟ آپ یہ بول دیجئے کہ اردو پڑھنے والوں کے ساتھ کسی قسم کا انصاف نہیں کیا جائے گا۔ میں منسٹر صاحب سے خاص طور سے یہ پوچھنا چاہ رہا ہوں صاحب کہ کئی اضلاع کے سلسلہ میں آپ جواب میں یہ بتارہے ہیں کہ کلکٹرس کے پاس سینیر اسسٹنٹس اور جونیر ٹرانسلیٹرس کے پوسٹس ہیں۔ کہاں کہاں اردو کی ان جائیدادوں پر عمل آوری ہوئی ہے؟ اردو ٹیچروں کی جائیدادیں کیوں پر نہیں کی جارہی ہیں؟ کیوں وہ de-reserve نہیں کئے جارہے ہیں؟ اردو کے ساتھ یہ تمام چیزیں ہورہی ہیں، اس پر حکومت کیا کررہی ہے؟ کتنی سنجیدہ اور serious ہے؟ میں آپ کے ذریعہ منسٹر صاحب سے جاننا چاہوں گا۔

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్) ః పదిహేను జిల్లాలలో ఉర్దూను రెండవ భాషగా ప్రకటించినందుకు చాలా సంతోషం.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): فاروق صاحب! اب یہ بھی آپ اردو کا سوال تلگو میں بولیں گے صاحب؟ اردو میں آپ سوال پوچھئے۔

جناب فاروق حسین (Sri Farooq Hussain): نہیں نہیں، منسٹر صاحب کو سمجھ میں آنے کے لئے میں تلگو میں بول رہا ہوں۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! یہی پریشانی میں تو ہم پریشان ہیں، یا ہم کو سمجھ میں آنا یا ان کو سمجھ میں آنا۔ یہ سمجھنے کا ہم کو کوئی نہیں سمجھ رہے ہیں۔

جناب فاروق حسین (Sri Farooq Hussain): نہیں نہیں، یہ آپ کا ہی سوال ہے، میں تلگو میں کر رہا ہوں، میرا بھی سوال یہی ہے، لہذا آپ کا جو سوال ہے، میں اس کو تلگو میں سمجھاتا ہوں، اس کے بعد ہم بات کریں گے۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): ٹھیک ہے صاحب، آپ ہی سمجھائیے۔

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): صاحب! وہ اردو جاننے والے ہیں، ان کو اردو معلوم ہے۔

(అంతరాయం)

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః ఉర్దూను రెండవ భాషగా పదిహేను జిల్లాలలో ప్రకటించినందుకు ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే జిల్లాలలో జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పిల దగ్గర కానీ ఉర్దూ భాషా అనువాదకులు ఎవరూ లేరు. ఉర్దూ భాష దరఖాస్తులు అంగీకరించడం లేదు. జిల్లాలో ఉర్దూ భాషను అర్థం చేసుకునేవాళ్లు, మాట్లాడేవాళ్ళు, అనువాదకులు ఎవరైతే ఉన్నారో వారిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఎస్.పి కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో నియమిస్తే ఉర్దూ భాషకు న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎలాగైతే మన తెలుగుభాషకు ప్రాధాన్యతను ఇస్తున్నామో అదే విధంగా ఉర్దూ భాషకు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఉర్దూ భాష విషయమై ఇటీవల ముఖ్యమంత్రిగారిని కలిస్తే 'నేను ఉర్దూను అర్థం చేసుకోగలుగుతాను, మాట్లాడగలుగుతాను, తెలుగు భాష నాకు ఒక కన్ను అయితే, ఉర్దూ భాష కూడా మరొక కన్ను ' అని వారు

చెప్పడం జరిగింది. రు.15 లక్షలు, రు.20 లక్షలతో ఉర్దూ భాష అభివృద్ధి చెందదు. దానికి ఐదు కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తే తప్పకుండా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో, రాయలసీమలో కర్నూలు, ఆంధ్రాలో గుంటూరు తదితర ప్రాంతాలలో ఉర్దూ భాష మాట్లాడేవారు చాలామంది ఉన్నారు కాబట్టి ఉర్దూ భాషకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ اردو کے ساتھ بہت ناانصافی ہوئی ہے۔ یہاں پر کونسل کا بورڈ اردو میں نہیں ہے۔ دوسری بات یہاں پر جو ترجمہ کرنے والے ہونے چاہئیں، اور سی ایم کرن کمار ریڈی صاحب نے بھی اعلان کیا تھا کہ یہاں کونسل میں ترجمہ کا انتظام کیا جائے گا، وہ بھی نہیں ہے۔ کسی بس میں بھی اردو کا بورڈ نہیں ہے۔ میری آپ سے گزارش ہے کہ کونسل میں جو بورڈ ہے، وہ اردو میں بھی ہونا چاہئے۔

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః ఉర్దూ భాషను ముస్లింలకే సంబంధించిన భాషగా చూస్తున్నారు. పాఠశాలలో ఉర్దూ భాష పోస్టులు భర్తీ కావడం లేదు.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః ఉర్దూ భాష భారతదేశ భాష. జాతీయ భాష.

(సభ్యులు సర్వశ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, పి.జె.చంద్రశేఖర్, డాక్టర్ కె.నాగేశ్వర్, డాక్టర్ ఎం.గేయానంద్, సయ్యద్ హైదర్ రజ్వీ తదితరులు తమ స్థానాలలో నిలబడి ఉర్దూ భాష ప్రాముఖ్యత గురించి మాట్లాడసాగారు)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ఏ ఒక్కరో మాట్లాడకుండా అందరూ కలిసి ఒకేసారి మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః అధ్యక్షా, సమాధానం కూడా ఉర్దూలో వచ్చింది.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, ఉర్దూ పాఠశాలలను బ్రతికించకుండా ఉర్దూను బ్రతికించడం సాధ్యంకాదు. ఉర్దూ భాష గురించి మాట్లాడుకునేటపుడు ప్రాథమికంగా ఉర్దూ పాఠశాలలు ఏమవుతున్నాయి? ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ అవుతున్నాయా? లేదా? అని పాఠశాలలో ఉర్దూ యొక్క పరిస్థితి మీద మనసు పెట్టకుండా ఉర్దూను పరిరక్షించడం మాత్రం సాధ్యం కాదు. 70 నుండి 80 శాతం ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. దీనిని సరిచేయాల్సిన అవసరం ఉంది. కనుక రాజకీయంగా ఒక నిర్ణయం తీసుకోండి. ఎస్.టి మహిళ కోసం ఉర్దూ పోస్టులు రిజర్వ్ చేస్తే ఆ మారుమూల గ్రామాలలో వాళ్ళు ఉండడం లేదు. ఆ కారణంతో సంవత్సరాల తరబడి అవి ఖాళీగా ఉంటున్నాయి. డీ నోటిఫై చేయండి, స్పెషల్ డి.ఎస్.సి పెట్టండి అని అడిగితే ఒక్కసారి మాత్రమే పెట్టారు. ఉర్దూ భాషను అభివృద్ధి చేయడమనే దానిని తీవ్రమైన అంశంగా పరిగణించి ఆ ఖాళీలు భర్తీ చేయడం కోసం ఒక ప్రకటన చేయమనండి.

(అంతరాయం)

డాక్టర్ ఎం.గేయానంద్ ః అధ్యక్షా, ఉర్దూ జూనియర్ కళాశాలలు కూడా ఒక సమస్యగా ఉంది. హైస్కూలులో చదువు పూర్తయిన విద్యార్థులు, ఆ తరువాత ఎక్కడికి పోయి చదువుకోవాలో అర్థం కావడం లేదు. దగ్గరలో జూనియర్ కళాశాల లేనందువల్ల చాలామంది హైస్కూలు విద్యార్థులు, ముఖ్యంగా ఆడపిల్లలు బడిమానేస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. సభలో లేవనెత్తిన ఈ ప్రశ్నను ప్రభుత్వం తీవ్రమైన అంశంగా పరిగణించి జవాబు ఇవ్వాలి.

డాక్టర్ కె.నాగేశ్వర్ ః ఉర్దూ భాషకు సంబంధించి ఒక సభాసంఘం వేయండి. అధ్యక్షా, మీకు ఉర్దూ బాగా తెలుసు కాబట్టి మీ నాయకత్వంలో సభా సంఘం వేయండి.

جناب دانم ناگیندر (Sri Danam Nagender): صاحب! یہاں پر جو بھی سوال اٹھائے گئے ہیں، میں آپ کے ذریعہ ہمارے ہر دلعزیز دوست کو بتانا چاہوں گا کہ جو committment ہماری کانگریس کی سرکار جو ہر دلعزیز جناب کرن کمار ریڈی کی سرکار کا ہے، ہندوستان کی تاریخ گواہ ہے صاحب کہ آج ریاست آندھرا پردیش میں جو کام اقلیتوں کے لئے کانگریس گورنمنٹ نے انجام دئے ہیں، آج تک کسی حکومت نے انجام نہیں دئے ہیں۔ اسی لئے میں بتا رہا ہوں کہ آج اردو اسکولس کے لئے ہو، یا ان کے ٹیچرس کے لئے ہو، یا ان کے infrastructure کے لئے ہو۔۔۔ کانگریس کی سرکار کا آج جو بجٹ ہے، اسے دیکھا جائے، اور اس سے پہلے کا بجٹ دیکھیں جو پہلے کی سرکار کا تھا، آج کئی سو کروڑ روپے مسلمانوں کی تعلیم کے لئے دئے گئے ہیں، یہ پہلی سرکار ہے آندھرا پردیش میں جس نے یہ کارنامہ انجام دیا ہے۔ ایسے سوال اٹھانے سے پہلے آپ بھی اپنے زمیر سے پوچھ لیجئے کہ کانگریس سرکار کن کن کاموں کو انجام دے رہی ہے۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! اردو کی بات کرو، یہاں پر language کی بات چل رہی ہے۔

پروفیسر ناگیشور راؤ (Prof. Nageshwar Rao): یہ زبان صرف مسلمانوں کی نہیں ہے، ہندوستان کے دل کی دھڑکن ہے، یہ صرف اقلیوں ہی کی نہیں ہے۔

(Interruption)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : ఉర్దూ భాష మైనారిటీ కాదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ప్రభుత్వానికి ఉర్దూ భాష పట్ల చిత్తశుద్ధి ఉంది. రాష్ట్రంలో మైనారిటీలు ఎక్కువగా ఉన్న జిల్లాలలో ఉర్దూను రెండవ భాషగా చేయాలనే ఉద్దేశ్యంతో మొత్తం పదిహేను జిల్లాలలో అమలు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి ఈ మధ్య కాలంలో కమిటీలను కూడా వేయడం జరిగింది. కమిటీలో ఒక మెంబర్‌గా మైనారిటీని తీసుకోవడం జరిగింది.

ఉ. 11.10

డా. గేయానంద్ ః ఉర్దూ భాష గురించి అడిగితే, మైనారిటీల గురించి చెపుతారేంటి సార్...

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అలాగే, జిఏడిలో కూడా ముగ్గురు డెప్యూటీ స్పెషల్ గ్రేడ్ తహశీల్దారులు ఉంటే, అందులో ఒక డెప్యూటి స్పెషల్ గ్రేడ్ తహశీల్దారు ప్రత్యేకంగా ఈ ఉర్దూని మానిటరింగ్ చేయడం కోసమే జిఏడి లో ఉన్నారు. అలాగే, ప్రతి జిల్లా కలెక్టర్లకు కూడా ఉర్దూ భాషకు సంబంధించిన రిక్రూట్‌మెంట్లను పూర్తి చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాకపోతే, అక్కడ చాలావరకూ ఉర్దూ పోస్టులను పూర్తిచేయలేదని గౌరవ సభ్యులు చెప్పారు. ఎందుకంటే, ఉర్దూ భాష విషయంలో ఆ భాషను అభివృద్ధి చేయకుండా, ఖాళీలను పూర్తిచేయకుండానే దరఖాస్తులు వస్తాయనేది కూడా జరగదు. నేను ఈ అంశాన్ని పాఠశాల విద్యా శాఖా మాత్యులు మరియు మాధ్యమిక విద్యాశాఖా మాత్యుల దృష్టికి ఆ పోస్టులకు సంబంధించిన అంశాన్ని తీసుకువెళతానని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, ప్రతి జిల్లాలో కూడా సెకండ్ లాంగ్వేజ్‌గా ఉన్న ఈ ఉర్దూభాషకు సంబంధించి పర్యవేక్షించడానికి ప్రతి జిల్లా కలెక్టర్ స్థాయిలో ఒక కమిటీ కూడా ఉంది. ఈ అంశంపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంది. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, ఆ కమిటీలు పని చేయడం లేదు...

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః ఈ మధ్యకాలంలో ఉర్దూ భాషకు సంబంధించి వచ్చినటువంటి దరఖాస్తులలో క్వాలిఫైడ్ వ్యక్తులు ఎవరూ వచ్చినటువంటి సందర్భం కూడా లేదు. అందుకే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఊర్దూ భాషను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందనే అంశాలను కూడా దృష్టిలో పెట్టుకుని, నేను విద్యాశాఖా మంత్రిగారితో మాట్లాడి, ఆ పోస్టులను భర్తీ చేసేందుకు కూడా తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆయనను కోరతాను. అలాగే, ఊర్దూ భాషను సెకండ్ లాంగ్వేజ్‌గా అభివృద్ధిచేసేందుకు ఈ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN: Now, we are closing the Question Hour...... Tea break for 20 minutes.

(Then the House adjourned at 11.12 a.m. for twenty minutes tea-break)

*ఉ.11.50*

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11-57 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR. CHAIRMAN: All the remaining questions i.e., L.C.Q No's.6728, 6707, 6732, 6808, 6843 and 6784 (25 to 30) are postponed. Now, Special Mention by Sri Cherupally Seetha Ramulu Garu.

## ప్రత్యేక ప్రస్తావన

**శ్రీ చేరుపల్లి సీతారాములు** (అసెంబ్లీ) ః అధ్యక్షా! రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదారు ఏళ్ళుగా ఎ.పి.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దాదాపు 5000 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. వారికి పని దినాలను కల్పించలేమనే ఉద్దేశ్యంతో ఇటీవల కాలంలో ప్రభుత్వం 491/1265 అనే సర్క్యులర్‌ను ఇష్యూ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడానికి వీలు ఉంటుంది. దీనివల్ల వారు ఉద్యోగ అభద్రతాభావానికి గురి అవుతున్నారు. వారికి చాలా తక్కువ వేతనం కేవలం రూ.5000/-లను మాత్రమే ఇస్తున్నారు. కాబట్టి వేతనాలను పెంచడంతోపాటుగా, ఉద్యోగ భద్రతను కూడా కల్పించవలసిన అవసరం ఉన్నది. వారి మెడకు కత్తి పెట్టినట్లుగా ఈ సర్క్యులర్ ఉంది. ఆ సర్క్యులర్‌లో, తనిఖీ చేసే విషయాలు, హెచ్.ఆర్ పాలసీ అమలు చేయడం లాంటి అంశాలు ఉన్నాయి. ఈ పనులన్నింటినీ కూడా ఫీల్డ్ అసిస్టెంట్లే చేయాలి. తక్కువ జీతానికి ఎక్కువ పని భారంతో వారు ఇబ్బంది పడుతున్నారు. జీతాలు పెంచకుండా, పని భద్రత కల్పించకుండా ఉపాధి హామీలో పనిచేస్తున్న వీరికి, సర్క్యులర్ రూపంలో ఉద్యోగ అభద్రతాభావాన్ని కలిగిస్తున్నారు. వారు చాలా ఆందోళనలు చేస్తున్నారు. నిన్ననే ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కూడా కొనసాగించడం జరిగింది. కాబట్టి 491/1265 సర్క్యులర్‌ని ఉపసంహరించుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ బి.చెంగల్ రాయుడు** (అసెంబ్లీ) ః అధ్యక్షా, కడప జిల్లా కోడూరు మండలంలో ఏనుగులు మామిడి , బొప్పాయి లాంటి తోటలను ధ్వంసం చేస్తున్నాయి. దాదాపు 40 కి.మీ దూరంలోని ఫారెస్టులో ఉన్న ఏనుగులు వచ్చి ఎక్కువ మొత్తంలో పండ్ల తోటలను ధ్వంసం చేస్తున్నాయి. నిన్ననే ఒక ఏనుగు చనిపోతే, దానికి పోస్టుమార్టం కూడా చేయడం జరిగింది. ఏనుగులు పండ్లతోటల దగ్గరకు రాకుండా ఉండటానికి, మహాత్మాగాంధీ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం ద్వారా ట్రెంచెస్ కొట్టించగలిగే, ఏనుగులు తోటలలోకి రావడానికి వీలు లేకుండా ఉంటుంది. అలాగే ఏనుగుల బాధితులకు నష్టపరిహారాన్ని ఇప్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.00 Noon

**SRI KAPILAVAI DILEEP KUMAR** : Sir, thank you for giving me an opportunity. Act 37/2005ద్వారా టీచర్స్ నుండి పెద్ద మొత్తంలో రికవరీ చేస్తున్నారు. గతంలో చాలాసార్లు టీచర్ ఎమ్మెల్సీలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు, యల్ఓపి గారు అందరమూ కలిసి దీని మీద ఆందోళన చేశాం . చర్యలు తీసుకోమని మీరు గవర్నమెంటుకు డైరెక్షన్ కూడా

ఇచ్చారు . అప్పుడు ముఖ్యమంత్రి గారి ముందు ప్రస్తావిస్తే, ఇప్పుడే చెప్పారు కదా ఆలోచిస్తామన్నారు. ఇప్పటి వరకూ ఏమీ జరగలేదు. ఇందిరా పార్కు దగ్గర వాళ్లు ధర్నాలు చేస్తున్నారు. రిటైర్డ్ టీచర్స్‌కు సంబంధించి లక్షల రూపాయల రికవరీ ఉండడం వల్ల వాళ్లు చాలా ఆందోళన చెందుతున్నారు. ఆ విషయంపై తమరి ద్వారా మరొకసారి ఇప్పుడు స్పెషల్ మెన్షన్ ఇచ్చాను. మీరిచ్చిన డైరెక్షన్‌కు సమాధానం రాకపోతే ఎలా? మేము ఏదైతే స్పెషల్ మెన్షన్ క్రింద, లేదా పిటిషన్ ద్వారా ఒక అంశాన్ని మెన్షన్ చేశామో దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారో రెండు రోజుల్లో తెలియజేయమని మీరు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి సార్. కొంత మంది సభ్యులు ఇక్కడ ఆరేళ్లు పని చేసి వెళ్లిపోతున్నారు. మేము ఇచ్చిన స్పెషల్ మెన్షన్స్‌కు సంబంధించి ఏమి చర్య తీసుకున్నారో గవర్నమెంటు ఒక లిస్టు ఇస్తే we will be happy, ఎవరైతే వెళ్లిపోతున్నారో వాళ్లకు satisfaction ఉంటుంది. ఫలానా డిపార్టుమెంటు తరపున ఫలానా చర్య తీసుకున్నామని మాకు తెలియజేయండి. కానీ ఇంత వరకు సమాచారం ఏమీ లేదు. నేను ఆరేళ్లలో ఎన్నోసార్లు స్పెషల్ మెన్షన్స్ ఇస్తే నాకు రెండు లెటర్స్ మాత్రమే వచ్చాయి, తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖకు పంపామని వచ్చాయి. ఆ కాగితమైనా మిగతా పిటిషన్స్‌కు సంబంధించి ఇప్పించండి, I will be happy. At least, I will come to know that it has been sent to somebody. మంత్రిగారున్నారు, మీరొక డైరెక్షన్ ఇవ్వండి సార్. ఇంత పెద్ద సభలో ఊరకే మాట్లాడి ఏమి ప్రయోజనం? I request you to kindly direct the Government to furnish the reply as to where our petitions have gone.

శ్రీ కె.వి.వి.సత్యనారాయణరాజు( తూర్పు,పశ్చిమగోదావరి) : సార్, యాక్ట్-37కు సంబంధించి ఇప్పటి వరకు ఈ సభలో చాలాసార్లు ప్రస్తావన చేశాం . అప్పట్లో మంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. Prospective గా అమలు చేయడానికి దయచేసి ఇనీషియేటివ్ తీసుకోమని ఏదైతే దిలీప్ కుమార్‌గారు చెప్పారో దాన్ని నేను సమర్థిస్తున్నాను, దయచేసి అది చేసి పెట్టండి. పాపం, ఆ టీచర్స్ చాలా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, దేశ భాషలందు తెలుగు లెస్స అని సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలచే వేనోళ్ల ప్రశంసించబడిన తెలుగు భాషకి తొలి నుడికారం దిద్దిన ఆదికవి నన్నయ పుట్టిన గడ్డ మా రాజమండ్రి. అక్కడ సాహితీ వికాసం కానీ, కళా సాంస్కృతిక ప్రాభవం కానీ వేనోళ్లగా అందరిచే ప్రశంసింబడిన నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈరోజు దేశంలో అనేక ప్రాంతాలలో పూర్వపు నామధేయాలను నగరాలకు గానీ, పట్టణాలకు గానీ తిరిగి పునరుద్ధరిస్తున్నారో, ఆ క్రమంలో రాజమండ్రి అనే పదాన్ని రాజమహేంద్రవరంగా మార్చమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. కారణం మనకందరికీ తెలుసు, వివేకవర్థిని అనే తొలి తెలుగు పత్రికను ప్రారంభించిన గడ్డ రాజమండ్రి.

అనేక మంది కవులు, కళాకారులకు పుట్టినిల్లు . ఈరోజు సాంస్కృతిక రాజధానిగా విరాజిల్లుతున్న నగరానికి ఆ రాజమహేంద్రవరం అనే పేరు సముచితంగా ఉంటుందే తప్ప ఎప్పుడో ఆంగ్లేయులు పెట్టిన రాజమండ్రి అనే పేరు సముచితం కాదనే మాట మీద్వారా తెలియజేస్తున్నాను. ఈ రకమైన పరంపరకు సభ యావత్తు ఒక నాంది పలికితే ఇతర ప్రాంతాలలో కూడా చాలా పూర్వపు నామధేయాలను పునరుద్ధరించడానికి అవకాశం దొరుకుతుంది కనుక రాజమహేంద్రవరంతో దీన్ని ప్రారంభించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ః మా వరంగల్‌ను కూడా ఓరుగల్లుగా మార్చాలి సార్.

మిస్టర్ ఛైర్మన్ః సారంగధర చరిత్రలో ఏ పేరుంది? రాజమండ్రి అని ఉందా లేక రాజమహేంద్రవరం అని ఉందా?

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః రాజమహేంద్రవరం అనే ఉంది సార్. బ్రిటిష్ వాళ్లు వచ్చిన తర్వాతే రాజమండ్రి అయింది.

మిస్టర్ ఛైర్మన్ః నన్నయ్య ఎక్కడ పుట్టాడు?

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః రాజమహేంద్రవరం లోనే సార్.

మిస్టర్ ఛైర్మన్ః ఇంకేమి మరి, చాలు కదా !

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః చాలంటే ఎలా సార్, గజిట్‌లో పేరు మార్చాలి కదా! అదేవిధంగా రాజరాజ నరేంద్రుడు పరిపాలించాడు కాబట్టి రాజమహేంద్రవరం అని పేరొచ్చింది అధ్యక్షా .

## <u>పిటిషన్స్</u>

శ్రీ బి. చెంగల్రాయుడుః సార్, మన కౌన్సిల్‌కు పిటిషన్స్ వెల్లువ ఎక్కువగా ఉంది. ఎందుకంటే కౌన్సిల్ మీద ఎక్కువ నమ్మకం వచ్చేసింది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజానీకానికి. ఎక్కువ పిటిషన్స్‌ను పరిష్కరించిన ఘనత మన కౌన్సిల్‌కే దక్కుతుంది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓం శివసాయి మెటల్ టెక్ వాళ్లు ఒక పిటిషన్ ఇచ్చారు. నాద్వారా మీకు ప్రజెంట్ చేయమన్నారు. నేను మీకు ప్రజెంట్ చేస్తున్నాను. త్వరతిగతిన దీన్ని పిటిషన్ కమిటీకి రెఫర్ చేసి ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు.)

శ్రీ యం.వి.యస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః సార్, శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఒరిస్సాకు బోర్డర్. తమరు అధికార భాషా సంఘం తరపున పొరుగు రాష్ట్రంలో తెలుగు భాషను అభ్యసిస్తున్న వారి ఇబ్బందులను పర్యవేక్షించి వచ్చారు. ఇది దానికి కొంత రివర్స్‌లో – మన రాష్ట్రంలో ఉన్న ఇతర భాషలకు సంబంధించిన విద్యార్థుల సమస్య. అది ఒరియా మీడియం స్కూల్. అక్కడ రెండవ భాషగా తెలుగు తప్పనిసరిగా నేర్చుకోవాలనే నిబంధన వాళ్ల మీద పెట్టారు. తమిళనాడులో లేకపోతే ఇంకొక రాష్ట్రంలో మన వాళ్లు చదువు తున్నపుడు, రెండో భాషగా తమిళం లేదా మరొక భాషను తప్పనిసరిగా నేర్చుకుని తీరాలి, తెలుగు నేర్చుకునే అవకాశం మీకు లేదంటే అది మనకు ఎంత బాధ కలిగిస్తుందో, అంతే బాధ ఇక్కడ ఒరియా వాళ్లకు కలుగుతుంది కాబట్టి వాళ్లకు రెండో భాషగా ఒరియా నేర్చుకునే అవ కాశం ఇవ్వాలని వాళ్లంతా కోరుతున్నారు. వాళ్లిచ్చిన పిటిషన్‌ను తమరికి సమర్పిస్తున్నాను. ఆ పిటిషన్‌ను పిటిషన్స్ కమిటీకి పంపించి వాళ్లకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు. )

శ్రీ ఉళ్లోల్ల గంగాధర్ గౌడ్ః సార్, నిజామాబాదు నగరంలో వెంగళ్రావ్ నగర్ కాలనీ, డివిజన్–36లో పేద వాళ్లకు గతంలో ప్రభుత్వం 400, 500 ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. కొంత మంది పేదవాళ్లు అక్కడ ఇళ్లు కట్టుకున్నారు, కొంత మంది కట్టుకోలేదు. ఆ హౌస్ సైట్స్ అక్రమాలకు గురవుతున్నాయి. కట్టుకున్న వారి ఇళ్లను బలవంతంగా ఆక్రమించుకుని వాళ్లను బయటకు వెళ్లగొడుతున్నారు. ఆ విషయం మీద ఫర్జానా బేగంతో బాటు మరొక 30 మంది కలిసి పిటిషన్ ఇచ్చారు. ఆ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను. వాళ్లకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పకుండా న్యాయం చేయాలని మీద్వారా ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు. )

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్) ః సార్, మీకు ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను. ఆర్. నాగేశ్వర్ రెడ్డి మరియు సిహెచ్. సైదయ్య లకు మున్సూరాబాదులో ఒక సొంత స్థలం ఉంది. రాజీవ్‌గాంధీనగర్, యన్.టి.ఆర్ నగర్, యాదవ కాలనీల వాళ్లు ఆ స్థలంలో ఇల్లీగల్‌గా బర్నింగ్ చేస్తున్నారు. పట్టా స్థలంలో ఆవిధంగా చేయకుండా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు.)

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table.

**PAPERS LAID ON THE TABLE :**

1. A copy of the 74th Annual Report of the Nizam Sugars Limited for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956.

Now, General Discussion on Annual Financial Statement (Budget) for 2013-2014.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, బడ్జెట్ మీద మాట్లాడే ముందు తమరి అనుమతితో ఒక విషయాన్ని రెయిజ్ చేస్తున్నాను. 20వ తేదీన తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపియం, టిఆర్‌యస్, పిడియఫ్ లకు చెందిన ఫ్లోర్ లీడర్స్ అందరమూ తమరికి Breach of Privilege, contempt of House మీద ఒక నోటీసు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే ఇక్కడ సభలో వ్యవసాయ బడ్జెటు ప్రవేశపెట్టడంలో నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమం జరిగిందని, అదే విధంగా కౌన్సిల్‌ను పూర్తిగా విస్మరించారని. వారి ప్రసంగంలో Mr. Speaker తప్ప Mr. Chairman అనే పదం ఎక్కడా కూడా వాడలేదు, కౌన్సిల్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఉన్న రూల్స్‌ను అమెండ్ చేయలేదు. అమెండ్ చేయకుండానే వాళ్లు ఆవిధంగా వ్యవసాయ బడ్జెటును ప్రవేశపెట్టారు. ఏదో కర్ణాటకలో చేశారు కాబట్టి ఇక్కడ మేము చేసేస్తున్నామనే పద్ధతిలో ఉన్నారు. రూల్స్‌కు విరుద్ధంగా చేశారు. మీరు మమ్ములను కర్ణాటకకు ఒక పర్యాయం తీసుకెళ్లారు. మూడేళ్ల క్రింద అక్కడ వ్యవసాయ బడ్జెటు పెట్టారు. వాళ్లు రూల్ నెం.169 ను incorporate చేశారు.

12.10pm

SRI DADI VEERABHADRA RAO: (Contd.)

Sir Karnataka State has incorporated Rule No.169. The Annual Financial Statement or the Statement of the Receipt and Expenditure of the Government in respect of each Financial Year as the Budget shall be presented to the Legislative Council, on such day as His Excellency Governor may direct.

On the similar lines, another provision has also been incorporated under Rule. 172. In this, nothing herein before contain shall be deemed to prevent the presentation of the Budget in the Legislative Council in two or more parts and when such presentation takes place, each part shall be dealt with in accordance with the Rules and if it were the Budget.

రెండు భాగాలుగా విభజించాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా రూల్‌ని అమెండ్ చేసుకుని బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. అసలు ఆ విషయమే కౌన్సిల్ రూల్సు కమిటీకి రాలేదు. రూల్సు అనుమతించకుండానే ప్రవేశపెట్టడమనేది రూల్సుకు విరుద్ధంగా జరిగింది కాబట్టి, దీనికి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్, కంటెప్ట్ ఆఫ్ ఆఫ్ ది హౌస్ అట్రాక్ట్ అయ్యే పరిస్థితి ఉందని ఆ రోజే తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. అసలు ఆ బడ్జెటును పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టడం కూడా జరగలేదు. ఒక పర్యాయం బడ్జెట్ స్పీచ్ అంటారు, మరో పర్యాయం పాలసీ స్టేట్‌మెంట్ అంటారు, ఇంకోసారి యాక్షన్ ప్లాన్ అంటారు, ఈ విధంగా సభను ఆయోమయానికి గురి చేసి, క్లారిటీ లేకుండా, ఏమి చేస్తున్నారో వారికే తెలియకుండా సభలో ప్రవేశపెట్టడం జరిగింది. దీనిమీద విచారణకు ఆదేశించినట్లుగా కూడా అసెంబ్లీ నుండి వార్తలు వచ్చాయి. తమకు కూడా మేము బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజెస్ కింద నోటీసు ఇవ్వడం జరిగింది. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? మొన్న జరిగిన బి.ఎ.సిలో పొరపాటు జరిగిందని మంత్రిగారు చెప్పారు హౌస్‌లో చెప్పాలి కదా అని తమరు కూడా మంత్రిగారితో అన్నారు. మేము వాకౌట్ చేసిన తరువాత ఆర్థిక శాఖామంత్రిగారు సభలో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగిందని తరువాత మాకు తెలిసింది. దీనికి సమాధానంగా ఏమీ ప్రకటన చేయలేదు ప్రభుత్వం. మరి మేము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అడ్మిట్ చేస్తారా? లేదా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు చెప్పినట్లు ఈ సభలో ఆర్థిక శాఖామంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అప్పుడు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు కాబట్టి వారి దృష్టికి రాలేదు. To prove itself that it is pro-farmers Government. The Government has contemplated and presented a full-fledged Budget in the first of its kind in the State and all efforts have been made. But, there was a little communication gap about the responsibility whether it has to be done by the Planning Department or whether it has to be done by the Ministry for Agriculture. However, I assure you that the Government is detrimental to present a full-fledged Budget on Agriculture from next year onwards and there is no confusion on it. But, the Government never maintained disrespect to the august House. It will never create any affrontation to the Privileges of the august House. Therefore, I will submit to the august House that there was a communication gap, for which the Government had regretted and assure you that in future such things will not recur and wherever there is a necessity for amending the Rules for the presentation of the Budget in the august House they will be incorporated in the Rules book. We will also discuss in the B.A.C. meeting and all such Rules would be incorporated.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రిగారు మాట్లాడుతూ, కమ్యూనికేషన్ గ్యాప్ అన్నారు గానీ, అది సరి కాదు సార్, ప్రొసీజరల్ ల్యాప్స్ జరిగింది. దాని గురించి ప్రస్తావించాలి. ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీస్ జరిగాయా, లేదా? నిబంధనలకు వ్యతిరేకంగా బడ్జెట్‌ను సమర్పించారా, లేదా? బడ్జెట్ ప్రజెంటేషన్ తరువాత మరే ఇతర ప్రస్తావనలు చేయడానికి వీలు లేదు అన్నటువంటిది రూల్సులో కూడా

స్పష్టంగా ఉన్నది. ఇటువంటి పొరపాట్లు జరిగాయా లేదా? దానికి మీరు సభకు ఇచ్చే సంజాయిషీ ఏమిటి?

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, the intensity of the communication gap has led to the procedure. That is why the Government has felt responsible and I will assure you from next year onwards a full-fledged Budget only after amending the Rules in order to facilitate the presentation of the Budget in the august House. Definitely, we will incorporate rules and assuring the august House that it will not be happened in future.

MR. CHAIRMAN: The presentation on Policy Statement on Agriculture Sector రామచంద్రయ్యగారే చదివి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదు. I have taken care. But, I did not allow any discussion after that. But, I did not allow any discussion after presentation of the policy document where I have said that the House was closed and the House would meet on the next day. లాప్స్ జరిగిందని ఆర్థిక శాఖామంత్రిగారు ఒక లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. In that letter he stated that there was a lapse in the matter and I regret very much. In writing he gave me a letter. On that day I said, with the consent of the House only the policy document was allowed in the House. I have clearly mentioned. On the morning itself the Minister for Finance and the Minister for Agriculture both came to me and I said that it was not approved and supplementary agenda was also issued. Then I said that with the consent of the House I will allow and I have allowed it with the consent of the House. With regard to the lapses in the matter the Finance Minister gave a letter regretting very much and the matter is closed in the B.A.C. Anyhow, here after subject to the amendment of the Rules only I will take into confidence.

SRI M.V.S. SARMA: Sir you have to decide that issue. When it is not part of the Budget. అది కూడా క్లారిటీగా చెబితే బాగుంటుంది. Otherwise, we will confine to the main Budget. We will be missing our priority.

MR. CHAIRMAN: They will give reply on policy statement and there will be no objection to the Government. That we will take care.

SRI M.V.S.SARMA: Sir, you will decide and give a direction.

MR. CHAIRMAN: Policy statement on Agriculture Sector, they would made a statement.

శ్రీ దాడి వీరభద్రరావు : వ్యవసాయ బడ్జెటును కూడా ఆర్థిక శాఖామంత్రే చదివారు. It happened in such a way that the Hon'ble Chief Minister he himself is the Finance Minister there. కాబట్టి ఇక్కడ కూడా ఆర్థిక శాఖా మంత్రి చెబితే సరిపోతుంది.

MR. CHAIRMAN: Mr. Dadi Veerabhadra Rao, you take initiative on Budget discussion.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టడం మేమేదో మాటలు చెప్పడం, అయిందని అనిపించుకోవడం 30 సంవత్సరాలనుండి అలవాటైపోయింది. జాబ్ శాటిస్‌ఫాక్షన్ ఉండడం లేదు సార్. గతంలో ఉన్న బడ్జెట్‌లు, వాటి మీద ఉండే చర్చలు అర్ధవంతంగా ఉండేవి. గతంలో ఇటువంటి చర్చలు జరిగినప్పుడు మేము ప్రస్తావించిన అంశాలపై ప్రభుత్వం స్పందించేది.

12.20 PM

అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పడం సాధ్యం కాదు కాబట్టి ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్‌ను గతంలో ఇచ్చేది. సభలో ఒక అంశాన్ని ప్రస్తావిస్తే, ఆ అంశం సంబంధిత శాఖకు వెళ్లడం, ఆ శాఖ దానిపై చర్యలు తీసుకోవడం జరిగేది. ఒక నెల రోజుల సమయంలోగానే సభలో చర్చించిన అంశాలకు సంబంధించిన ప్రభావం, దాని ఫలితం కనపడడం, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం గతంలో జరిగింది. ఉదాహరణకు, గతంలో మేము రాకముందు ఒక పన్ను ఎగవేత (tax evasion) కేసు గురించి ఒక గౌరవ శాసనసభ్యుడు సభలో ప్రస్తావించడం జరిగింది. సమావేశాలు జరుగుతూ ఉండగానే మూడవరోజే, ఆ పన్ను ఎగ్గొట్టిన వారి మీద రైడింగులు జరిగాయి, ఆస్థిని సీజ్ చేయడం జరిగింది, తిరిగి యాక్షన్ టేకెన్ రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. ఆ విధంగా నేడు ఏమీ జరగడం లేదు. మొన్న ముఖ్యమంత్రిగారిని చూశాను, వారు ఒక స్పీచ్‌ను తయారు చేసుకుని వచ్చారు, వారేమి మాట్లాడదలచుకున్నారో అది మాట్లాడుకుని వెళ్లిపోయారంతే. క్లారిఫికేషన్లకు తమరు అవకాశం ఇచ్చారు కాబట్టి కొన్నింటిని మేము అడిగాము. అన్ని విషయాలను సభలో అడగడానికి సమయం చాలదు. సిస్టమ్‌లో కొన్ని లోపాలు జరుగుతున్నాయి. మేము ఏమి మాట్లాడినా రికార్డు అవుతోంది, పుస్తకంలో ప్రింట్ చేస్తారు తప్ప, వీటిపై చర్యలు లేకపోతే చర్చ దేనికోసం? విధాన నిర్ణయాలు సంగతి వేరే. ప్రభుత్వంలో ఎవరు అధికారంలో ఉంటే వారు విధాన నిర్ణయాలు చేస్తారు. మేము ఇచ్చిన సలహాలు పాటిస్తే పాటించవచ్చు, వద్దంటే మానుకోవచ్చు, ఆ రకంగా ఉంటుంది. అందుచేత, నేడు సభ్యులకు కూడా జాబ్ సాటిస్‌ఫాక్షన్ లేని పరిస్థితి ఉంది. ప్రజాప్రతినిధులకు ప్రత్యేకించి ఈ టెర్మ్‌లో సరైనటువంటి సమాధానాలు రాకపోవడం, సంతృప్తికరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టలేకపోవడం జరుగుతోంది.

సభ్యులు ప్రస్తావించిన అంశాలు కేవలం సభకు మాత్రమే పరిమితమై మంత్రిగారి సమాధానంతోనే అయిపోయేటటువంటి పరిస్థితి కాకుండా దాని ఫాలో అప్ యాక్షన్ అనేది ప్రభుత్వం నుంచి రావాలనేది మా అభిప్రాయం. సంబంధిత శాఖలు కూడా ఆ అంశంపై ప్రాపర్‌గా స్పందించాలి. కేవలం ఆర్థికశాఖకు మాత్రమే కాక బడ్జెటు అన్ని శాఖలకు సంబంధించినది. ఏ శాఖనుంచి ఎటువంటి సమాధానాలు వచ్చాయో వాటిని పరిశీలించి వాటి పై సరైన చర్యలను తీసుకునే అవకాశాన్ని వారు వినియోగించుకోవలసిన అవసరముంది. సభ్యులు ప్రస్తావించిన అంశాలపై చర్యలు తీసుకోవాలని, అటువంటి వాతావరణాన్ని క్రియేట్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

నేడు రాష్ట్ర బడ్జెటు రూ. 1,61,346 కోట్లు. ఇందులో, ప్రణాళిక బడ్జెటు రూ. 59,422 కోట్లు, ప్రణాళికేతర ఖర్చు రూ. 1,01,926 కోట్లు. ద్రవ్యలోటు రూ. 24,487 కోట్లు. 2012-13 వ సంవత్సరం డిసెంబర్ నెలకు రూ. 17 వేల కోట్లు బడ్జెటులో కోత ఉంది. అంటే, గత బడ్జెటుకే రూ. 17 వేల కోట్లు బడ్జెటులో కోత ఉన్న పరిస్థితి రావడం జరిగింది.

(సభలో ప్రతిపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉంటే కనీసం ఒక్క మంత్రికూడా లేకపోవడం అగౌరవపరచడమేనని సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, ఎం.వి.ఎస్. శర్మ, నారదాసు లక్ష్మణరావు, కపిలవాయి దిలీప్‌కుమార్, బోడకుంటి వేంకటేశ్వర్లు, పోట్ల నాగేశ్వర్‌రావు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్ తదితర ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి నిరసన వ్యక్తం చేశారు.)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : శ్రీ సి.రామచంద్రయ్యగారు బయటకు వెళ్లారు, ఇప్పుడే వస్తున్నారు.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY: (Without mike) Sir, till the Ministers come, we will not speak.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : (మైకు లేకుండా) అధ్యక్షా, మంత్రులెవరూ సభలో లేరు. సభలో ఏ చర్చ జరిగినా మంత్రివర్గానికి అవసరం లేదా?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : (మైకు లేకుండా) అధ్యక్షా, మూడు రోజుల కిందట తమరు స్వయంగా డైరక్షన్ ఇచ్చిన తరువాత కూడా మంత్రులు రాకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అవును, సభలో మంత్రులుండాలి. పిలిపించండి.

శ్రీ బోడకుంటి వేంకటేశ్వర్లు : (మైకు లేకుండా) అధ్యక్షా, మన హౌజ్ లీడర్ మన శాసనపరిషత్ సభ్యులే. కానీ శాసనసభ్యుల నుంచి మంత్రులుగా అయినవారు ఒక్కరు కూడా సభలో లేరు. ఇది కౌన్సిల్‌కే అవమానం.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా, ఇది ఆన్ రికార్డే డైరక్షన్ ఇవ్వండి. సంప్రదాయం పాటించాలి. తప్పకుండా సభలో వారుండాలి. ఏదైనా వారి శాఖలో అర్జంటు పనులున్నప్పుడు నలుగురు

లేక ఐదుగురు మిస్ కావచ్చు కానీ, ఇది మంచి సంప్రదాయం కాదు. తప్పనిసరిగా అటెండెన్స్ ఉండాల్సిందే.

శ్రీ బోడకుంటి వేంకటేశ్వర్లు : (మైకు లేకుండా) అధ్యక్షా, మీరు కూడా అధ్యక్షస్థానం నుంచి ఆదేశించారు. కానీ లాభం ఏమిటి? తిరిగి అదే అవుతుంది. ఈ రోజు ఏ గ్రూపు ఉందో ఆ గ్రూపు మంత్రులను ఉండనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : శ్రీ సి. రామచంద్రయ్యగారూ, మీరు మంత్రులకు, అధికారులందరికీ కూడా చెప్పండి. ఈ విధంగా చేయడం సభను అగౌరవపరచినట్టు అవుతుంది. తప్పకుండా అందర్నీ పిలిపించండి.

శ్రీ సి.రామచంద్రయ్య : నేను నోట్ చేసుకుంటాను. We will ask the Ministers to attend the House.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గతంలో ఆర్థికశాఖ, ప్రణాళికశాఖ మరియు ఇతర శాఖలకు చెందిన కార్యదర్శులు సభకు రావడం ఆనవాయితీగా ఉండేది. వారు ఎవరూ లేకుండా సభను అగౌరవపరచడం దురదృష్టకరం. అధికారులకోసం సభ వేచియుండే పరిస్థితి ఉండకూడదు. మన పని మనం చేసుకుంటూ ముందుకు వెళదాం. దీనిని ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకోవాలి. ఈ రోజు సభలో ఉన్న మంత్రుల బృందం అంతా ఇక్కడ ఉండాలి. వారు లేకుండా సభానాయకులు ఉన్నారు, ఆయనే అన్నీ చూసుకుంటారని, సభను వదలి వెళ్లపోవడమనే విధానం మంచిది కాదు. ఎన్నిసార్లు చెబుతాము. అది వారికుండాలి.

గత సంవత్సరం యొక్క బడ్జెటులోని రూ. 17 వేల కోట్ల కోతను సవరించుకుని అదే బడ్జెటును పెడితే సరిపోయి ఉండేది. కానీ, అలాకాకుండా, ఈ సంవత్సరం క్రిందటి సంవత్సరం బడ్జెటు కంటే 16.5 వేల కోట్లు ఎక్కువగా పెట్టారు. అంటే, గత సంవత్సరంలో ఉన్న బడ్జెటు కోత మరియు ప్రస్తుత సంవత్సరంలో ఉన్న అదనపు బడ్జెటు కలిపితే సుమారు 33 వేల కోట్లు ప్రాక్టికల్ బడ్జెటు కంటే ఎక్కువగా కనపడుతోంది. దేనికోసం ఇదంతా జరుగుతుంది?

జీతాలకు సుమారు రూ. 34 వేల కోట్లు, పెన్షన్లకు సుమారు రూ. 14 వేల కోట్లు, వడ్డీలకు సుమారు రూ. 14 వేల కోట్లు, రుణాలకు సుమారు 8 వేల కోట్లు, అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్పెండిచర్ కోసం సుమారు రూ. 7,900 కోట్లు కేటాయించారు. ప్రణాళికేతర వ్యయం రూ. 1,01,926 కోట్లలో రూ. 80,324 కోట్లు కేవలం బడ్జెటు జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, రూణాలు, అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కే సరిపోతోంది.

అంటే, ప్రణాళికేతర వ్యయంలో సుమారు 80 శాతం, మొత్తం బడ్జెటులో సుమారు 50 శాతం వీటికోసం ఖర్చవుతోంది.

12.30pm

ఇంకా మిగిలిన రూ.81,000 కోట్లు ప్రభుత్వం దగ్గర ఉంది. దానినే వివిధ శాఖలకి ఏ రకంగా అలాట్‌మెంట్ చేయాలనే ప్రతిపాదనలు చేయడం జరిగింది. కోతలకు దాదాపుగా రూ.10,000 కోట్లు తీసేస్తే, అందులో రూ.70,000 కోట్లు మిగిలేటువంటి పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు ఏవిధంగా ఫైనాన్స్‌ను రెయిజ్ చేస్తారు? పన్నులు పెంచుతారా? అభివృద్ధిని తగ్గిస్తారా? సంక్షేమాన్ని తగ్గిస్తారా? దీనిని బట్టి బడ్జెట్‌లో ఏవైతే ఇచ్చారో అవన్నీ కూడా రేపు ఇంప్రాక్టికల్ అన్న మాట. ఏవి అమలు జరగవు, ఎందుచేతనంటే బడ్జెట్ పుస్తకం ఫిగర్స్‌లోనే లోపాలున్నాయి. ప్రభుత్వం ఏవిధంగా అయిందంటే, ప్రెస్టేజీకి పోతుంది. ప్రెస్టేజీకి పోయి, ఎక్కువ ఫిగర్ ఇవ్వాలి, రికార్డ్ బ్రేక్ ఫిగర్ ఇవ్వాలని పోతుంది తప్ప, ప్రాక్టికల్‌గా మనకు ఎంత సాధ్యమవుతుందో, అంతే పెడదామనే ఆలోచన లేకుండా పోవడం జరిగింది. 2010-11లో రూ.1,13,000.00 కోట్ల బడ్జెట్ పెడితే, రూ.1,00,000.00 కోట్లు మాత్రమే ఖర్చయింది. 2011-12లో రూ.1,28,000.00 కోట్ల బడ్జెట్ పెడితే, రూ.1,16,000.00 కోట్లు మాత్రమే ఖర్చయింది. 2012-13లో రూ.1,45,000.00 కోట్ల బడ్జెట్ పెడితే, దానిని సవరించి మళ్లీ రూ.1,39,000.00 కోట్లకు తీసుకురావలసిన పరిస్థితి వచ్చింది. ఈవేళ రూ.1,61,000.00 కోట్లు ఇది జరిగే పనేనా? అధ్యక్షా. ఇదంతా ఎలా పూరిస్తారని అడిగితే, పన్నుల రూపంలో అనే పరిస్థితి. మేము పన్ను వేయక తప్పదూ, మీరు చెల్లించక తప్పదని ప్రభుత్వ స్పష్టంగా చెబుతుంది. ఛార్జీలు పెంచక తప్పదు-మీరు చెల్లించక తప్పదని చాలా స్పష్టంగా చెప్పడమనేది జరుగుతుంది. అప్పులు చూసుకున్నట్లైతే రూ. 1,79,637.00 కోట్లు పెరిగిపోయినటువంటి పరిస్థితులు ఉన్నాయి. తలసరి అప్పుగా చూస్తే ప్రతి ఒక్కరి మీద రూ.21,000.00 పడేట్లుగా ఉంది. 2004 నుండి 2013-14 వరకు చూసినట్లైయితే రూ1,13,244.00 కోట్లు అప్పుగా ఉన్నటువంటి పరిస్థితి. 1980 నుండి 2004 వరకు ఐదుగురు ముఖ్యమంత్రులైన శ్రీ నందమూరి తారక రామారావు, శ్రీ కోట్ల విజయ భాస్కర రావు, శ్రీ జనార్ధన రెడ్డి, శ్రీ ఎం. చెన్నారెడ్డి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి సమయంలో చేసినటువంటి అప్పులు మరియు అంతకుముందు ఉన్నటువంటి అప్పులు గాని చూస్తే, రూ.66,393.00 కోట్లు ఉండగా, 2004-05 నుండి ఈరోజు వరకు రూ.1,13,244.00 కోట్ల అప్పులు తీసుకురావడమనేది జరిగింది. ఇవి కాక ట్రాన్స్‌కో లాంటి కొన్ని సంస్థలకు గ్యారంటీస్ ఇచ్చారు. మీరు అప్పు చెల్లించకపోతే, మేము చెల్లిస్తామని వారి తరపున ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంటే అది కూడా అప్పు క్రింద లెక్కనే, దానికి కూడా మన బాధ్యత ఉంటుంది. అది చూస్తే రూ.15,173.00 కోట్లు ఉంది. అవి మరియు ఇది కలిపితే మొత్తంగా రూ.1,94,810.00 కోట్లు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నెత్తిమీద అప్పుల తాలూకు భారం ఉండడమనేది జరిగింది. ఇలాగే అప్పుల్ని పెంచుకుంటూ పోతే, వాటిని వాయిదా పద్ధతిలో చెల్లించడానికి కూడా డబ్బు కేటాయించలేకపోతున్నాం. వీటిమీద వడ్డీ చెల్లించడానికి కూడా

ప్రొవిజన్ లేకుండా అవుతుంది. చాలా కష్టంతో వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ అప్పుల మొత్తం అంతటిమీదా అప్పుల ఇన్‌స్టాల్‌మెంటులు, వడ్డీ చెల్లించడానికి డబ్బులేక, ఈ సంవత్సరం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.25000 కోట్లు కేటాయించడం జరిగింది. మరొక రూ.25000 కోట్ల అప్పు తీసుకోవడానికి మరో ప్రతిపాదన చేయడం జరిగింది. పాత అప్పుల తాలుకూ వడ్డీలు చెల్లించడానికి ఈ అప్పును ప్రతిపాదించడమైంది. ఇది మన ఆర్థిక పరిస్థితి. అందుకనే మీ కష్టంలో మేమూ భాగం పంచుకుంటామని, ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయమని, మీ బాధలేంటో స్పష్టంగా చెప్పండని, అన్ని పక్షాలను సంప్రదించమని, రాష్ట్ర ప్రజలకు ఈ విషయంలో ఒక క్లారిటీని మనం ఇవ్వాల్సింది ఉంది. మేము గతంలో చాలాసార్లు చెప్పడం జరిగింది.

SRI C. RAMACHANDRAIAH: Sir, a developing State always will borrow. But, to what extent it has to borrow has been decided by the Government of India keeping in view the prudential norms. That is why FRBM Act has been incorporated. The amount that has been borrowed by the State is within the limits of FRBM Act. That is what I wanted to bring to the notice of the Hon'ble Leader of Opposition.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎఫ్.ఆర్.బి.ఎం. లిమిట్స్ అనేవి ఉన్నాయికాబట్టి ఈ మొత్తానికి పరిమితం అయ్యారు. లేకపోతే ఐదు లక్షల కోట్ల అప్పులు సంపాదించి ఉండేవారు! ఆ చట్టం ఎక్కువ అప్పులు తీసుకురాకుండా కొంతవరకు రక్షిస్తుంది.

మనకు ఓన్ ట్యాక్స్ రెవిన్యూస్ చాలా విపరీతంగా పెంచారు. 2012-2013 రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం చూస్తే, ఓన్ ట్యాక్స్ రెవిన్యూస్ ప్రజల మీద భారం మోపే ట్యాక్స్‌ల ద్వారా వచ్చే రాబడి ఆంధ్రప్రదేశ్‌కి 2012-13లో రూ.66,000 కోట్లు. రూ.93,000 కోట్లతో మహారాష్ట్ర దేశం మొత్తం మీద ట్యాక్సుల రూపంలో ఎక్కువ వసూలు చేస్తున్నటువంటి మొదటి రాష్ట్రమైతే, రూ.71,000 కోట్లతో తమిళనాడు రెండవ స్థానంలో వుంది. కాగా, రూ.66,000 కోట్లతో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలోవుంది. తరువాత, యు.పి., యం.పి., వెస్ట్ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్ ఇవన్నీ మన వెనకేవున్నాయి. ట్యాక్స్ బర్డెన్స్ అక్కడ తక్కువ. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోలిస్తే అవి ఇంకా పెరిగాయి. అవి ఎంతవరకు పెరిగాయంటే, ప్రస్తుత సంవత్సరం స్టేట్ ఓన్‌ట్యాక్స్ రెవెన్యూస్ రూ.72,442 కోట్లుగా ఉన్నాయి. ఇంత మొత్తాన్ని ప్రజల దగ్గరనుండి మనం వసూలు చేస్తున్నాం. మరి గతంలో 2007-2008లో చూసినట్లయితే, ఈ ట్యాక్స్ రూ.28,000 కోట్లుగా ఉండేది. దీనిని ప్రస్తుతం రూ.72,000 కోట్లకు తీసుకువచ్చారు. ఇదంతా ప్రజల దగ్గరనుండి వసూలు చేస్తున్న డబ్బే కదా! మేమ ట్యాక్స్‌లు వేయం, పన్నులు వేయం, మిమ్మల్ని బాధలు పెట్టం అని చెప్పినటువంటి ప్రభుత్వం, వరుసగా ట్యాక్స్‌లమీద బ్రతికే పరిస్థితి. ప్రజలను ట్యాక్స్‌లకు గురిచేసేటువంటి పరిస్థితి. ఎంత ట్యాక్స్ పెంచారో దీనిమీద చాలా స్పష్టంగా తెలియడం జరుగుతుంది. 2008-09 సంవత్సరంలో రూ.4,600 కోట్లు

పెంచారు, 2009-10 లో రూ.1875 కోట్లు పెంచారు, 2010-11లో రూ.10,000 కోట్లు పెంచారు, 2011-12లో రూ.8,000 కోట్లు పెంచారు, 2012-13లో రూ.13,000 కోట్లు పెంచారు, 2013-14లో రూ.6,000 కోట్లు పెంచారు. ప్రస్తుతం రూ.72,000 కోట్లు ట్యాక్స్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గరనుండి వసూలు చేయడం జరుగుతుంది.

SRI C. RAMACHANDRAIAH: Sir, this is not because of any additional taxation that has been imposed. This is due to the augmentation of the revenues because of the increased economic activity.

శ్రీ దాడి వీరభద్రరావు : గతంలో కూడా రాజశేఖర్ రెడ్డిగారున్నప్పుడు, రోషయ్య గారున్నప్పుడు ఈ విషయం చర్చకు వచ్చింది. ఎకానమీ ఇంప్రూవ్ అయిపోయింది, ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిపోయింది, ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడిపోయింది. ఆదాయం పెరిగిపోయింది, ప్రజలు లక్షాధికారులు, కోటీశ్వరులు అయిపోయారు అని చెబుతున్నప్పుడు కోట్లాది ప్రజలను రూపాయికి కిలో బియ్యం, రెండు రూపాయలకి కిలో బియ్యం మీద ఆధారపడేట్లు ఎందుకు చేశారు మీరు. ఎవరి ఆర్థిక స్థితి పెరిగిందండి? ఈరోజుకు కూడా ఉచిత బియ్యాన్ని, రూపాయికి కిలో బియ్యాన్ని రెండు రూపాయలకి కిలో బియ్యాన్ని ఇవ్వమని ప్రజలు అడిగే స్థాయికి వచ్చారంటే మీరిచ్చిన ఫిగర్స్ అన్నీ కూడా తప్పుల తడకలే కదా. పేద, మధ్య తరగతి ప్రజల తాలూక ఆర్థిక పరిస్థితి ఏమి మెరుగుపడలేదు. కొంతమంది దళితుల ఆర్థిక పరిస్థితిని మాత్రమే మీరు మెరుగుపరిచారు. డబ్బున్న వారిని మరింత డబ్బున్న వారుగా చేశారు. ఈ రాష్ట్రంలో సుమారుగా 50 మంది కొత్త సుడో క్యాప్టలిస్టుల్ని తయారు చేయడం జరిగింది ఈ ప్రభుత్వంలో. ఈవేళ రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థని శాసించేటువంటి పరిస్థితి రావడం జరిగింది.

మ 12.40

ఈ ప్రభుత్వం తాలూకు ధ్యేయం అంతా కూడా కొంతమంది పారిశ్రామికవేత్తలను తయారుచేసి వాళ్ళను రేపు మనం ఉపయోగించుకోవాలనే పద్ధతిలో ఉన్నారే తప్ప పేద, దళిత వర్గాల గురించి కానీ, మధ్యతరగతి ప్రజల గురించి కానీ, వాళ్ళకి జరిగే కష్టాల గురించి కానీ ఆలోచించే భావం ఏనాడు కూడా కనబడలేదు. ఇదిగాక అన్ని శాఖలలో కూడా యూజర్ ఛార్జీలు కొత్తగా పెట్టారు. ఏమి వాడుకుంటే వాటికి పన్నులు పడుతున్నాయి.

రిజిస్ట్రేషన్ శాఖలో 2012-13 సంవత్సరంలో రు.42 కోట్లు యూజర్ ఛార్జీలు వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో అడుగుపెడితే చాలు డబ్బు వసూలు చేయాలని ప్రభుత్వానికి ఆశ పుట్టి ఈ రోజు వీటిని పెంచాలని నిర్ణయించారు. రు.737 కోట్లు ప్రొవిజన్ పెట్టారు. రు.42 కోట్లు ఎక్కడ? రు.737 కోట్లు ఎక్కడ? కేవలం ఒక శాఖలో ఇంతకంటే శిక్ష ప్రజలకు ఏమి ఉంది?

రవాణాశాఖలో చూసినట్లయితే 2012-13 సంవత్సరంలో రు.48 కోట్లు ప్రొవిజన్ పెట్టారు. అయితే రు.305 కోట్లు వసూలు చేశారు. అది చూసి ఈ సంవత్సరం రు.557 కోట్లు వసూలు చేయాలని ప్రొవిజన్ పెట్టారు. ఈ అంకెలు ఏ రకంగా వెళ్ళిపోతున్నాయి? ఎంత జంపింగ్ జరుగుతోంది? ఎంత శాతం పెరుగుదలకు వెళ్ళిపోతుంది? ఇది న్యాయమేనా?

ఆబ్కారీశాఖలో కూడా కొత్తగా రు.211 కోట్లు యూజర్ ఛార్జీలు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏదైనా కట్టడానికి సిద్ధంగా ఉన్నారు కదా. మనం వసూలు చేస్తామనే విధంగా ఉంది ప్రభుత్వం. ఇకపోతే కేంద్రం కూడా మరొకపక్క నుంచి అదే విధంగా చేస్తోంది. రాష్ట్రం చిన్న రాబందయితే కేంద్రం పెద్ద రాబందు. ఆ పెద్ద రాబందు ప్రజల మీద సర్వీస్ ఛార్జీ ప్రవేశ పెట్టారు. అసలు సర్వీస్ ఛార్జీ వసూలు చేయబడనటువంటి వస్తువులేదు. ప్రతి వస్తువు మీద సర్వీసు పన్నును వసూలు చేయాలని కొత్తగా నిబంధన పెట్టారు. గత సమావేశంలో రాజేశ్వర్‌రావుగారు హోటల్ బిల్ తీసుకువచ్చారు. బేరర్‌కు ఇచ్చే టిప్పు మీద కూడా హోటల్ వారు సర్వీస్ ఛార్జీ వసూలు చేశారు. ఆ రోజు మంత్రి ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ, ఇది మా దృష్టికి రాలేదు, టిప్పు మీద ఎలా వసూలు చేస్తారు? దీనిమీద చర్య తీసుకుంటామన్నారు. కానీ చేసేది ఏమీ లేదు. ఇక్కడ ఏమి మాట్లాడినా పైకి వెళ్ళవు, ఏమీ ఉండవు. అక్కడితో అయిపోతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః గౌరవ ప్రతిపక్ష నాయకులు రాబందు అనే పదాన్ని తీయించెయ్యండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః సుధాకర్ రెడ్డిగారు శాసన సభ్యులుగా కాకుండా ప్రభుత్వంలో ఒక భాగం అయిపోయి ఉంటే ఇంకా చాలా సంతోషించేవాడిని.

ఇకపోతే నేనెందుకు తక్కువ తినాలని అన్నారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు. వారు పెద్ద కసరత్తు చేసి ఈ భవనాలు ఏమిటి? ఇళ్ళు కట్టుకోవడం ఏమిటి? ఎవరి డబ్బుతోటో వాళ్ళు ఇళ్ళు కట్టుకోవడం ఏమిటి? ప్రభుత్వానికి కూడా ఇవ్వాలి కదా? అని కొత్తగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి పన్నులను విపరీతంగా పెంచేశారు. ఇంతకుముందు ప్లింత్ ఏరియాపై పన్నులు ఉండేవి. కానీ ఇవాళ ప్లింత్ ఏరియా కాదు, ఎంత ఏరియాలో కడుతున్నారో దానిని దృష్టిలో పెట్టుకుని చదరపు మీటర్లలో లెక్కించి పన్నులను వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

హిందూజా గురించి నిన్న మాట్లాడాము. హిందూజాకు ఇచ్చిన1100 ఎకరాల మీద ల్యాండ్ యూస్ కనవర్షన్ ఛార్జీలు, డెవలప్‌మెంట్ ఛార్జీలు ఎందుకు వసూలు చేయలేదని నిన్న మేము ప్రశ్నిస్తే, 300 ఎకరాలలో మాత్రమే నిర్మాణాలు చేస్తున్నారు, అందుచేత 300 ఎకరాలకు మాత్రమే మేము నోటీసులు ఇచ్చాము. రు.171 కోట్లకు ఇచ్చిన నోటీసును విత్‌డ్రా చేసుకుని రు.51 కోట్లకి మాత్రమే నోటీసులు ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. మరి ఇక్కడేమైంది. ఇక్కడ మాత్రం అదికాదు. పేదలు, మధ్య తరగతి మీద మాత్రం మొత్తం ఏరియా మీద ఛార్జీలు వసూలు చేస్తామనే పద్ధతిని ప్రవేశ పెట్టారు. నివాసాలకు ఒక రేటు, వాణిజ్యాలకు ఒక రేటు. వీటన్నిటినీ చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో, మున్సిపాలిటీలకు చెల్లించే ఛార్జీలు కూడా అంతే సమానంగా ఉండే పరిస్థితి రావడం జరిగింది. ఇది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు. పెద్ద వాణిజ్య భవనాలకు మీరు ఏద్దైనా చేసుకోండి. నివాస భవనాల మీద అంత భారం మోపితే ఎలా? అందరూ డబ్బు ఉన్న వాళ్ళే ఇళ్ళు కట్టుకుంటారని అనుకోకండి. బ్యాంకులో లోను, అప్పులు తీసుకుని ఇళ్ళు కట్టుకుంటారు. వాటికి వడ్డీలు చెల్లించుకోవాలి. మధ్యతరగతి, చిన్న తరగతి వాళ్ళందరి మీద ఎంత భారమండీ. అంత డబ్బు చెల్లించి వాళ్ళు ఇళ్ళు ఎలా కట్టుకోగలరండీ? వాళ్ళు ఇల్లు కట్టుకోవడానికి అంచనా వేసుకుంటారు తప్ప, చార్జీలు కట్టుకోవడానికి అంచనా వేయరు. ఛార్జీలు కట్టుకోవడంతోనే సరిపోతుంది. ఇల్లు కట్టుకోవడం అవదు. ఆరు నెలలుపోతే ప్లాన్ ల్యాప్స్ అయిపోతుంది. మళ్ళీ రెన్యువల్ చేసుకోవాలి. మళ్ళీ దానికి డబ్బు.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా వాణిజ్యపరమైన ఏజెన్సీలుగా మారిపోయాయి. ప్రభుత్వానికి ఒక ఏజెంటు కింద తయారైపోయాయి. భూములను అమ్మడం, భూములను అమ్మగా వచ్చిన డబ్బును ప్రభుత్వానికి అప్పజెప్పడం. ఇదే వాళ్ళపని. ఒక్క అభివృద్ధి పరమైన చర్యలు లేవు. ఈ తొమ్మిది సంవత్సరాలలోనూ ఒక్క లే అవుట్ కూడా వేసినటువంటి పాపాన పోలేదు. హౌసింగ్ యాక్టివిటీస్‌ను టేకప్ చేసినటువంటి పాపాన పోలేదు. గతంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ప్రధానమైన ధ్యేయం ఏమంటే లే అవుట్‌లు వేయడం, భూమిని సేకరించడం, లే అవుట్‌ను డెవలప్ చేయడం వంటివి చేసేవారు. ఒక వెయ్యి ప్లాట్లు వేస్తే ఐదువేల దరఖాస్తులు వచ్చేవి. లాటరీ వేసేవారు. పారదర్శకంగా ఉండేది. సాధారణ మధ్య తరగతి ప్రజలు ఇళ్ళు కట్టుకోలేరు. వాళ్ళకి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కట్టించి ఇచ్చేవి. ఇప్పుడు యాక్టివిటీ లేదు. జీరో యాక్టివిటీ. అసలు వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియనటువంటి పరిస్థితి. కనీసం ఇప్పుడైనా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బలోపేతం చేయడానికి మీరు ఏదైనా ప్రయత్నం చేస్తారా? మళ్ళీ మీరు రారు. ఈ ఒక్క సంవత్సరం అయినా సరే, కనీసం వెళ్ళిపోయేముందైనా సరే బాగా చేశారన్న విధంగా అయినా పనిచేస్తారా?

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ఎవరు వస్తారు?

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు రారు. మేం వస్తాం.

(సభలో నవ్వులు)

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెరిగిపోయిన తరువాత దీనిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయి. నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో మేము సఫలీకృతం కాలేదని ప్రధానమంత్రిగారు పార్లమెంట్‌లో కూడా అంగీకరించారు. సోనియాగాంధీ గారు కూడా వారి సమావేశంలో చెప్పడం జరిగింది. కొంత ప్రయత్నం చేస్తే మీరు చేయలేరా? గతంలో చంద్రబాబునాయుడుగారు తరచూ యాక్టివిటీ పెట్టి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారో మీకు తెలియనిదా? ఇవాళ ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు? పెరిగినటువంటి ధరలను ఎందుకు అరికట్టలేకపోతున్నారు? మరి రు.3000 కోట్లు సబ్సిడీ బియ్యానికి ఖర్చు పెడుతున్నారు. పౌరసరఫరాల శాఖకు మొత్తం రు.3231 కోట్లు ఇచ్చారు. అందులో రు.3000 కోట్లు బియ్యానికే పోతుంది. పైగా రచ్చబండలో కార్డులకొరకు దరఖాస్తులు అడిగారు. పదిలక్షలమంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. పది లక్షల మందిని మీరు అర్హులుగా ప్రకటించారు. వాళ్ళ పరిస్థితి ఏమిటి? వాళ్ళకు బియ్యం ఇవ్వరా? ఇస్తే ఇందులో దీనికి ప్రొవిజన్ ఏది? తరువాత తొమ్మిది సరుకులను ఒక ప్యాకెట్‌లో పెట్టి మీకు ఇస్తామని అంటున్నారు.

మ. 12.50

అధ్యక్షా, ఆ ప్యాకెట్‌లో గోధుమపిండి, పంచదార, చింతపండు, పసుపు, పామాయిల్, కందిపప్పు, మిరపపొడి, ఉప్పు మొదలైన 9 రకాల సరుకులను ఒక ప్యాకెట్‌లో పెట్టి ఇస్తారట. తినడానికి ఇచ్చే బియ్యమే పనికిరాకుండా పోతున్నాయి. ఆ బియ్యాన్నే ఎవరూ తినలేకపోతున్నారు. ఈ రోజున జరుగుతున్న పరిస్థితి ఏమిటంటే, పనికిమాలిన బియ్యాన్ని ప్రజలకు ఇచ్చి, వాళ్లు తీసుకోకపోతే, ఆ బియ్యాన్ని లారీల ద్వారా అమ్ముతున్నారు. అవి అమ్మిన తరువాత వాటిని రైస్ డీలర్లు మంచి బియ్యంలో ఈ బియ్యాన్ని కూడా మిక్స్ చేసి ఆ మిక్స్ అయిన బియ్యాన్ని బయట రూ.45.00, రూ.50.00 లకు అమ్మడం జరుగుతోంది. ఆ విధంగా మీరు ఇచ్చే బియ్యం సామాన్య ప్రజలకు అందకుండా, దుర్వినియోగం అవుతోంది. ఈ విధంగా మీరు మంచి బియ్యాన్నే సక్రమంగా సరఫరా చేయలేకపోతున్నారు, ఇక ఈ 9 సరుకులను ఏ విధంగా సరఫరా చేస్తారు? ఇవన్నీ పనికొచ్చేవేనా, ప్రజలకు ఉపయోగపడేవేనా, ప్రజలు

తినడానికే మీరు ఇస్తారా, వీటిమీద మాకు ఏమీ నమ్మకం లేదు. ఇది పెద్ద ఫ్లాప్ ప్రోగ్రాం అవుతుంది. ఇందులో ఏ మాత్రం సందేహం లేదు. ఎందువలనంటే, గతంలో కె. చిరంజీవి గారు కూడా ఇలాగే చెప్పారు, వీటిని ఈ రకంగా ఇస్తామని చెప్పడం జరిగింది, బహుశా దానిని మీ ప్రభుత్వం ఇన్స్పిరేషన్‌గా తీసుకున్నారేమో. సంతోషం, కానీ మీరు ఇవ్వలేరు, ఇచ్చేటటువంటి చిత్తశుద్ధి మీకు లేదు. ఒక ప్రాజెక్టును పెడతారు, ఆ ప్రాజెక్టు గురించి ఒక మాట చెప్పేసి, ఒక పేరు పెట్టేసి, అది ఫినిష్ అయిపోయిందని, వేరేది చేస్తున్నామని చెపుతున్నారు. మరొక విషయం ఏమిటంటే, ఈ తొమ్మిది సరుకులకు సంబంధించి సుమారు రూ.660కోట్లు ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఇందులో డబ్బులు ఎక్కడ ఉందని అడుగుతున్నాను. సుమారు రూ.3,231కోట్లను మీరు మొత్తం బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసి, అందులో సుమారు రూ.3,000 కోట్లను బియ్యానికి ఇచ్చేస్తే, ఇంకా రూ.231 కోట్లు మిగిలాయి. అంతేగాకుండా, ఇంకా 10 లక్షల మంది వరకూ బియ్యాన్ని ఇవ్వాలి. దానికి కొంత తీసేస్తే, ఇంక మిగిలింది నిల్ బ్యాలెన్సు. ఈ నిల్ బ్యాలెన్సుతో ఏం చేస్తారు. ఒక వేళ మీరు ఇదే ఇచ్చేస్తే, బియ్యాన్ని తగ్గిస్తారా? అంతేకదా, ఏదో ఒక మాయ చేసి, అదో, ఇదో, ఏదో ఒకటి మిస్ అవకతప్పదు. కాబట్టి, అది బడ్జెట్‌లో మీ తాలూకు ప్రొవిజన్.

అధ్యక్షా, ఈ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి కారణం పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడం. ఈ ధరలను పెంచక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి కూడా చెప్పారు. దానిని కూడా మేము విభేదిస్తున్నాము. ఎందుచేతనంటే, పెట్రోలు, డీజిల్ ధరలకు సంబంధించి ఆయా కంపెనీలు నష్టాలలో నడుస్తున్నాయని చెప్పారు. అధ్యక్షా, ఆ కంపెనీలకు నష్టాలు రావడం లేదు. నేను ఆ కంపెనీల తాలూకు 2011-12 సంవత్సరపు బ్యాలెన్స్ షీట్లు తీసి చూశాను, అందులో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు 2011-12 సంవత్సరంలో దాదాపు రూ.3,955కోట్లు లాభం వచ్చింది. అలాగే భారత్ పెట్రోలియం వారికి రూ.6,269కోట్లు లాభం వచ్చింది. వాళ్ళ బ్యాలెన్స్ షీట్లలోనే వారు ఆ మాటలు చెప్పారు. కంపెనీలు నష్టపోతున్నాయని చెప్పి, ఎందుకు సార్, ఇలా సత్యదూరమైన మాటలు చెప్పడం. ఆ కంపెనీలను బావు చేయడానికి ఆ భారాన్ని ప్రజల మీద మోపుతున్నారు. అది అయిపోయింది, దానిని వదిలేయండి. ఇక కేంద్ర ప్రభుత్వం మీకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అందులో ఏం ఉన్నాయంటే, రాష్ట్ర ప్రభుత్వాలు వీటికి సంబంధించి టాక్సును వసూలు చేస్తున్నారని, వాటిని తగ్గించుకొమ్మని చెప్పారు. వీటిని మీరు అమలుపరచారా? పెట్రోలు మీద దాదాపు 31 శాతం టాక్సును వసూలు చేస్తున్నారు. డీజిల్ మీద కూడా 22 శాతం టాక్సును వసూలుచేస్తున్నారు. కనీసం, అందులో, ఇందులో కూడా 5 శాతం టాక్సును కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా దానిని మీరు ఎందుకు అమలుపరచలేదు. మీకు ఈ రాష్ట్రప్రజల మీద ఏమాత్రం కనికరం లేదు. అందుచేత, ఇవన్నీ కూడా తడిసిమోపెడయ్యాయి. దానివలన అన్ని రకాలుగా ధరలు విపరీతంగా పెరగడం జరిగింది.

1983వ సంవత్సరంలో ప్రతి మనిషికి కూడా తిండి, బట్ట, ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, సంక్షేమ పథకాన్ని భారతదేశంలో మొట్టమొదటిసారిగా అమలుపరచింది శ్రీ ఎన్.టి.రామారావు. ఆ నాడే ఎన్.టి. రామారావుగారు ప్రతి మనిషి, ప్రతి కుటుంబం కూడా ఆకలితో ఉండకూడదని, వారికి గృహం ఉండాలని, కట్టుకోవడానికి బట్ట ఉండాలనే భావంతోనే ఈ పథకాలను ప్రవేశపెడితే, ఆనాడు దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ కూడా వ్యతిరేకించాయి.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః సార్, శ్రీమతి ఇందిరాగాంధీ గారు రోటీ, కపడా, మకాన్ ఇచ్చారు...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అవునవును, రూ.1500లకు పాకలు ఇచ్చారు. తరువాత దానిని అన్ని పార్టీలు వ్యతిరేకించినా, ఈనాడు ఆ పార్టీలన్నీ కూడా ఎన్.టి.రామారావు గారు పెట్టిన విధానాన్నే అమలుపరిచేటటువంటి పరిస్థితి రావడం జరిగింది. ఎవరు ముఖ్యమంత్రిగా మారినప్పటికీ, అదే వ్యవహారాన్ని ఈ రోజున చేయడం జరుగుతోంది. అదేవిధంగా, ఇందులో భాగంగానే చూసినట్లయితే....

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, ఒక్క విషయం ' గరీబీ హఠావో ' అనేటటువంటి నినాదాన్ని దేశానికి అందించి, ఆచరణలోకి తీసుకువచ్చిన మొట్టమొదటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారు. దానిని కూడా గౌరవ సభ్యులు ఒకసారి ఉటంకించాలి.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఉటంకిస్తాము. అప్పుడు అన్నారు ' గరీబోంకో హఠావో ' కాదు శ్రీమతి ఇందిరాగాంధీగారంటే మాకు చాలా గౌరవం ' గరీబీ హఠావో '. కానీ, వాటిని అమలుచేయలేకపోయారు, అవి స్లోగన్స్ వరకే మిగిలిపోయాయి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః " గరీబీ హఠావో " అనేది మా నినాదమైతే, మీది " గరీంబోంకో హఠావో " నినాదం.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఇప్పుడు నినాదాలు ముఖ్యం కాదు, ప్రస్తుతం ఏం జరుగుతోంది, జరుగుతున్నటువంటి పరిస్థితులు ఏమిటి? భారతదేశం మొత్తం మీద రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టింది అన్నాదొరైగారు. రెండవసారి శ్రీ ఎన్.టి. రామారావు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః మేము కిలో రూ.1.90పైసలకే బియ్యాన్ని ఇచ్చాము...

శ్రీ దాడి వీరభద్రరావు ః దానిని ఎవరూ నమ్మలేదు కదా. అంటే, పెట్టేవాళ్ళను, ఆ మనుషులను ప్రజలు నమ్ముతారు. ఇక రెండవ అంశానికి సంబంధించి ఇందిరమ్మ గృహాలు అన్నారు. 2012-13వ సంవత్సరానికి సంబంధించి చూసినట్లయితే, సుమారు రూ.2,323కోట్లు వాటికి కేటాయించి, సుమారు రూ.1700కోట్లు ఖర్చు పెట్టారు. అందులో కూడా ఇంకా డబ్బులు మిగిలాయి. 2013-14 సంవత్సరానికి సంబంధించి రూ.2,323 కోట్లే కేటాయించారు. ఇందులో బ్యాంకులకు సంబంధించి పాత బకాయిలు ఏవైతే ఉన్నాయో, అవి రావు. ఆ బాకీలే దాదాపు రూ.400కోట్లు ఉన్నాయి. ఇక మిగిలింది రూ.1923కోట్లు. పైగా ఈ ఇందిరమ్మ ఇళ్ళను ఎప్పట్లోగా పూర్తి చేస్తారు. ఐఏవై ఇళ్ళకు సంబంధించి మన రాష్ట్ర వాటా సుమారు రూ.25 శాతం చెల్లించాలి. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వం సుమారు 3 లక్షల వరకూ మంజూరు చేశారు. అందులో మనం చెల్లించవలసింది రూ.525కోట్లు. ఇంక ఇందులో ప్రొవిజన్ ఎక్కడ ఇచ్చారు? ఈ రూ.1923కోట్లలో రూ.525కోట్లు తీసేస్తే, ఇంకా రూ.1300కోట్లు మాత్రమే మిగులుతోంది. అంటే, రేపు గృ హ నిర్మాణాన్ని చేపట్టే పరిస్థితి ఏ మాత్రం కూడా లేదన్నమాట. రచ్చబండ కార్యక్రమంలో ఇంకా 11 లక్షల మంది ప్రజలు ఈ గృహాలకు అర్హులని మీరు నిర్ణయం చేశారు. వారికి ఇవ్వడానికి మీరు డబ్బులు బడ్జెట్‌లో కేటాయించలేదు. కాబట్టి, రేపు ఆ పథకం అమలు జరుపబోయేటటువంటిది, ఉపయోగపడేటటువంటి పథకం కాదని ఈవేళ తేలిపోయింది.

ఇక పెన్షన్లకు సంబంధించి పరిశీలించినట్లయితే, కల్లుగీత కార్మికులకు సంబంధించి గతంలో రూ.18 కోట్లు ఉంటే, దానిని ఈ రోజున రూ.15కోట్లకు తగ్గించారు. అందులో రూ.3కోట్లు కట్ చేశారు. ఎస్.టి.లకు ఇచ్చే పెన్షన్లు రూ.21 కోట్లు ఉంటే, దానిని రూ.11 కోట్లకు తగ్గించారు. ఇంతవరకూ ఇంత తగ్గించవలసిన అవసరం ఏం వచ్చింది? అంటే, ఇంతవరకూ ఈ ప్రభుత్వం ఒక్కొక్క పథకాన్ని నీరుగార్చుతూ వచ్చింది. ఆ పథకాల పేర్లు ఉంటున్నాయి తప్ప, ఆ పథకాలు ప్రజలకు అందలేనటువంటి పరిస్థితి రావడం జరుగుతోంది.

అదేవిధంగా, ఈ ప్రభుత్వం మంచి నీరుకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు. మొన్న బి.ఏ.సి.లో మన ఛైర్మన్‌గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే, అందులో మంత్రులు, అధికారులు అందరూ వచ్చారు. ముఖ్యంగా హైదరాబాదు, సికింద్రాబాదులలో మరి కొన్ని ప్రాంతాలలోనూ, వారానికి ఒక రోజు మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నామని అప్పుడు వారు అన్నారు. బంజారాహిల్స్‌లో రోడ్డు నెం.12 లో ఉన్న ఎం.ఎల్.ఏ. క్వార్టర్లకు త్రాగు నీరు లేదు. అక్కడ మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు ఎక్కువగా ఉన్నారు. ఎం.ఎల్.ఏ.లకు, మంత్రులకు మంచినీరు ఇచ్చే పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం లేకపోతే ఇంక ప్రజలకు మంచినీరును ఏ విధంగా అందజేస్తారు? అసలు ఇచ్చేటటువంటి పరిస్థితి ఉందా? మీరు ఇవ్వలేరు. అలాగే విశాఖపట్టణం, విజయవాడ లలో కూడా మంచి నీరు లేదు. కనీసం, మంచినీటిని అయినా సక్రమంగా సరఫరా చేయడానికి తగినటువంటి కృషి చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు

విఫలమయ్యింది? ఈ ప్రభుత్వం ఎన్నో స్కీములు పెట్టేస్తోంది. క్రొత్తగా వచ్చేటటువంటి పరిశ్రమలు ఏవైనా ఉన్నట్లయితే, ఆ పరిశ్రమలకు మంచి నీరు ఇవ్వవలసి వస్తే, ఉన్న నీటిని 10 ఎంజిడి, 20 ఎంజిడిలుగా తీసుకువెళ్ళి వాటికి ఇచ్చేస్తారు. కానీ, త్రాగడానికి మాత్రం నీరు అందే పరిస్థితి ఉండదు. ఈ రోజు పవర్‌కట్ వలన గ్రామాలలో కూడా మంచినీరు అందనటువంటి పరిస్థితి ఉంటోంది. రాష్ట్రం మొత్తంమీద చూసినట్లయితే, సుమారు 72,000 జనావాసాలలో మంచినీళ్లు లేవు. ప్రభుత్వం తాలూకు లెక్కలే నేను చెపుతున్నాను. 32,000 జనావాసాలలో మంచినీటికి కటకటలాడుతున్నారు. మొత్తంమీద రాష్ట్రంలో సుమారు 45 శాతం ప్రజలకు మంచినీళ్లు లేవు.

*మ.1.00*

14,000 గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య కనపడుతోంది. నల్గొండ ప్రాంతంలో ఉప్పునీటి సమస్య. స్పీకర్‌గారు ఆ ప్రాంతాలను పర్యటించారు. కానీ ఈ రోజు వరకు కూడా సమస్య పరిష్కారం కాలేదు. త్రాగు నీటి పథకాలను కాంట్రాక్టర్ల చేతికి ఇస్తుంటే, వారు కోట్ల రూపాయలను స్వాహా చేస్తున్నారు. దాదాపు 23 పథకాలను ఒకే కాంట్రాక్టరుకు అమలు చేయడానికి అప్పగించితే, రూ.115 కోట్లు దోపిడీ చేశాడని, పథకాలు అమలు కావడం లేదని కాగ్ రిపోర్టు ఇచ్చింది. కాగ్ నివేదికలు మాకు అవసరం లేదంటారు, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా మాకు అనవసరం అంటారు, అసలు మీరు ఈ ప్రభుత్వాన్ని ఎలా నడుపుతున్నారు?

ఆరోగ్యం – నేషనల్ హెల్త్ పాలసీ ప్రకారం, ఆరోగ్యానికి ఏడు శాతం నిధులు ఇవ్వాలి. ఆ ఏడు శాతం నిధులను కూడా బడ్జెట్‌లో కేటాయించలేకపోయాము. ఈ రాష్ట్రంలో 2011 మే నెల నుంచి, 2012 ఏప్రిల్ వరకు, అంటే ఒక సంవత్సరంలో 12,000 మంది శిశు మరణాలు సంభవించాయి. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఆరోగ్యానికి కేవలం రూ.6000/- కోట్లను కేటాయించారు. ఇవి ఏమి సరిపోతాయి. ఆసుపత్రులలో డాక్టర్లు లేరు, మందులు లేవు, సిబ్బంది లేరు, మౌలిక సదుపాయాలు లేవు. దిల్‌సుఖ్‌నగర్ ఉగ్రవాద దాడి బాధితులను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుని వెళితే, ఐ.సి.యులో వారికి పడకలు, మందులు లేక, వారిని కార్పొరేటు ఆసుపత్రులకు తరలించే పరిస్థితి వచ్చింది. పి.హెచ్.సిలను బలోపేతం చేయడానికి ఈ సారి కూడా చర్యలు తీసుకోలేదు. ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. కేవలం ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు ఇచ్చాము, సరిపోతుంది అంటే కాదు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులన్నిటిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మద్యపానం – ఇది ప్రభుత్వానికి చాలా ఆసక్తిగల విషయం. మద్యపానం అంటే చాలా ఉత్సాహం. ఎందుకంటే దీనిమీద బాగా డబ్బు వస్తుంది..

శ్రీ వై. శివరామిరెడ్డి ః మీరు పెట్టిందే కదా !

శ్రీ దాడి వీరభద్రరావు ః మేము పెడితే, మీరు తీసివేయండి. మేము పరిపాలన నుంచి బయటకు వచ్చి తొమ్మిది సంవత్సరాలు అయింది. ఇంకా మా పేరే చెప్పుకొని మీరు బ్రతుకుదామని అనుకుంటున్నారు కానీ మీకొక విధానం అంటూ ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. ఎప్పుడూ చంద్రబాబునాయుడుగారి నామ పారాయణంతోనే మీరు కాలక్షేపం చేస్తున్నారు తప్ప మీకంటూ ఒక విధానం లేదు. మేము చేసిన తప్పులుంటే మీరు సవరించుకోండి. ఎందుకు సవరించడం లేదు. ఆరోజు మేము తప్పు చేస్తే మీరు ఎందుకు ఆపలేదు. ఇప్పటికీ ఎందుకు సవరించలేకపోయారు. ఎందుకంటే, మీకు డబ్బు కావాలి. ముఖ్యమంత్రిగారి పేషీలో, మంత్రుల పేషీలలో గాంధీగారి బొమ్మ ఉంటుంది. గాంధీ పేరు చెప్పుకొని బ్రాందీ త్రాగిస్తున్నారు. ఎక్సైజ్ పాలసీకి కేటాయించినది రూ.7,500 కోట్లు. దీనికి వ్యాట్ ద్వారా వచ్చేది రూ.12,000 కోట్లు, యూజర్ చార్జీల ద్వారా వచ్చేది రూ.200 కోట్లు, మొత్తం రూ.20,000 కోట్లు వస్తుంది. అంత పెద్ద మొత్తంలో డబ్బు వస్తుంది కాబట్టి దీనిగురించి మాట్లాడే పరిస్థితి ఉండదు.

ఇక్కడ విచిత్రం ఏమిటంటే, మన రాష్ట్రంలో రోజుకు 30 లక్షల లీటర్ల పాలు వినియోగం అవుతాయి. దాని ఖరీదు రూ.9 కోట్లు. అదే మద్యం అయితే రోజుకు 39 లక్షల లీటర్లు. పాలు 30 లక్షల లీటర్లు ఖర్చు అవుతుంటే, మద్యం 39 లక్షల లీటర్లు ఖర్చు అవుతుంది. పాలకు రూ.9 లక్షలు ఖర్చు అవుతుంటే, ప్రజలు సేవించిన మద్యానికి ఖర్చు రూ.80 కోట్లు. ఇది ప్రతి రోజూ జరిగే ఖర్చు. అంటే మనం ఎక్కడకు పోతున్నాము. ఏముందని ఈ ప్రభుత్వంలో ఉన్నందుకు గర్వంగా ఉందని మాట్లాడుతున్నారు. భావి తరాలకు మనమిచ్చే సూచనలు ఏమున్నాయి? ఈ కాలంలో పద్నాలుగేళ్ళ పిల్లలు పబ్‌లకు వెళ్ళి త్రాగుతున్నారు. అమ్మాయిలు కూడా పబ్‌లకు వెళుతున్నారు. విశాఖపట్నంలో ఇలాంటి సంఘటనలు నేను స్వయంగా చూసాను. డిస్ట్రిక్ట్ రెవ్యూ కమిటీలో ఈ విషయమ్మై నేను పెద్ద గొడవ చేశాను. అసలు విశాఖపట్నంలో పబ్‌లకు అనుమతులు లేవు. కానీ పబ్‌లు ఉన్నాయి, బ్రహ్మాండంగా అర్ధరాత్రివరకు నడుస్తున్నాయి. ఇదంతా ఏంటి. ఆ కమిటీలో గొడవ తరువాత ఒక మూడు నెలలపాటూ పోలీసులు హోటళ్ళపై, పబ్‌లపై రైడ్ చేశారు. తరువాత అంతా మామూలే. ఆ రోజు కమిటీలో మాట్లాడిన మాటలకు, చాలా మంది తల్లితండ్రులు చాలా మంచి విషయాలు మాట్లాడారని నాకు ఫోను చేశారు. పిల్లల భవిష్యత్తు గురించి తల్లితండ్రులు ఎంతో బాధ పడుతున్నారు.

దేవాలయాలు, పాఠశాలల ప్రక్కన బార్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. స్టేడియాలలో మద్యం అమ్మకాలు. షాపింగ్ మాల్స్‌లో కూడా బార్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆఖరికి

దేవాలయాలకు వచ్చేవారు కూడా త్రాగుతారు కాబట్టి, అక్కడ కూడా మందు షాపులను ఏర్పాటు చేయమంటారు మీరు. గుడికి దూరంగా మద్యం షాపులు ఉండాలనే నిబంధన ఉన్నా పట్టించుకోరు. గతంలో ప్రాణ మిత్రులను చూసేవారం. కానీ ఇప్పుడు అందరూ పాన మిత్రులే. త్రాగేవారే మిత్రులు. సమాజం, స్టేటస్ మారిపోయింది. మందు త్రాగని వాడు పనికిరాని వాడు. తాగే వాడే సరైన వాడు. దయచేసి, బార్లకి, పాన శాలలకు, మద్యం షాపులకు వెంకటేశ్వరస్వామి, మహాత్మాగాంధీ పేర్లను మాత్రం పెట్టకుండా చూడండి.

గతంలో జరిగిన సంఘటనలు చూస్తే, రాష్ట్రం అంతా లిక్కర్ మాఫియా వచ్చింది, అందులో ఎం.ఎల్.ఎలు, మంత్రులు ఉన్నారని పెద్ద గొడవలు జరిగాయి. గొడవ ఎ.సి.బి దగ్గరకు వెళ్ళింది. వారు చార్జ్ షీట్ ఫైల్ చేశారు. చివరకు ఆ కేసు ఏమైందో మాకు తెలియదు. అందులో ఎవరెవరు ముద్దాయిలో, చార్జ్‌షీటులో ఉన్న వివరాలన్నీ కూడా ఈ సభలో ఉంచాలి. ఆ మాఫియాలో ఎవరెవరు ఉన్నారో ప్రజలకు తెలియాలి. అందులో సీక్రెట్ ఏముంది. ఎ.సి.బి తీసుకున్న చర్యలన్నీ కూడా ప్రజలకు తెలపవలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను.

బడ్జెట్‌లో ఒక క్రొత్త అంశాన్ని పెట్టారు. అది ముఖ్యమంత్రిగారి స్వీయ నిధి. గతంలో ఏ ముఖ్యమంత్రి అలాంటి నిధిని ఏర్పాటుచేసుకోలేదు. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక, 2011-12వ సంవత్సరంలో రూల400/- కోట్లు, 2012-13వ సంవత్సరంలో రూ.600/- కోట్లు, 2013-14 సంవత్సరానికి రూ.985 కోట్లు ఆ నిధికి కేటాయించారు. అంటే దీని పేరు ఏమిటని నేను అడుగుతున్నాను.

1.10p.m

అంటే దీని పేరు ఏమిటని అడుగుతున్నాను. " పార్టీ ఫిరాయింపుల నిరోధక ఫండ్" .. కాంగ్రెస్ పార్టీలో ఉండే వాళ్లు వేరే పార్టీలోకి వెళ్లకుండా వాళ్లను పిలిచి, ఇదిగో నీకు ఇదిస్తున్నాను, ఇదిగో నీకు అదిస్తున్నా నని చెప్పే నిధి . కిరణ్ కుమార్‌రెడ్డిగారు చాలా Wiseman అని మనం ఒప్పుకోవలసిందే, ఏ ముఖ్య మంత్రికీ ఇది సాధ్యం కాలేదు. ఈ రాష్ట్రంలో అగ్రికల్చర్ ఫీడర్స్‌ను సెపరేట్ చేయ డానికి వెయ్యి కోట్లు కావాలంటే సెంట్రల్ కమిషన్ చేతులెత్తేసింది. ఇక్కడ వుండే ఈ నిధి నుంచి కొంత అయినా అప్పుడ ప్పుడు దానికిస్తే అగ్రికల్చర్ ఫీడరైనా మనకు వచ్చి ఉండేది. మీ మీటింగులో మొన్న కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు అడిగారు. మాకు కోటి రూపాయల చొప్పున రోశయ్యగారు ఇచ్చారు, మీరు దాన్ని రెండు కోట్లు చేయండని అడిగారు. మూడు వందల మంది ఉన్నారు, రూ.985కోట్లలో మూడు వందల మందికి మూడు వందల కోట్లు ఇస్తే ఇంకా సియం గారికి రూ.600 కోట్లు మిగిలిపోతుంది కదా ! ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలకు రూ.200కోట్ల చొప్పున నిధులు వస్తాయి . ఆ నిధులు ఇచ్చింటే కనీసం గ్రౌండు లెవె ల్‌లో వాళ్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉండేది.

రైల్వేలో స్టేట్ ఫండ్స్ విషయం చూస్తే – గతంలో 100శాతం గ్రాంటుతో రైల్వేలో పనులు టేకప్ చేశారు. ఇటీవల మూడు, నాలుగు సంవత్సరాల నుంచి మ్యాచింగ్ గ్రాంటు అడుగుతున్నారు రాష్ట్ర ప్రభుత్వాన్ని. దానికి గత సంవత్సరం కేటాయించింది రూ.116కోట్లు . ఈసారి రూ.100కోట్లు కేటాయించారు. దక్షిణ మధ్య రైల్వేలో గతంలో రాష్ట్రం 11 ప్రాజెక్టులను యాక్సెప్ట్ చేస్తే ఇప్పుడు వాటికి డబ్బులు లేవు. There is no allotment for those projects. MMTS Second Phase కి మ్యాచింగ్ గ్రాంటు క్రింద రూ.500కోట్లు కావాలి, దానికి ప్రొవిజను లేదు, పెట్టలేదు రాష్ట్ర ప్రభుత్వం . కడప-బెంగళూరు రైల్వే లైనుకు రూ.2500కోట్లు కావలసివస్తే రూ.40కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఈవిధంగా తక్కువ నిధులు కేటాయిస్తే ఎప్పుడు పూర్తవుతుందండీ ఆ లైను? విజయవాడ-భీమవరం-నర్సాపూర్ డబ్లింగ్‌కు రూ.2వేల కోట్లు అవసరం ఉంటే రూ.40కోట్లు మాత్రమే పెట్టారు. భద్రాచలం-కొవ్వూరు లైనుకు రూ.96కోట్లు కావలసివస్తే – నిల్, ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. రాష్ట్రంలో ఉండే రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? దానికి తగిన నిధులు కేటాయించాలి కదా ! ఎంత ఇస్తే ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయో, అంత మొత్తాన్ని కేటాయించి ఈ ప్రాజెక్టులను టేకప్ చేసి పూర్త చేయవలసిన అవసరం వుంది.

ఈ రాష్ట్రంలో యస్సీ, యస్టీలను ఉద్ధరిస్తున్నామన్నారు. యస్సీ, యస్టీ కమిషన్‌ను ఇంత వరకు constitute చేయలేదు. ఎందుకు constitute చేయలేదు? అది ఖాళీ అయి రెండేళ్లయింది. ఈరోజు వరకు చేయలేదు. మేము డిమాండ్ చేస్తున్నాం, యస్సీల సంక్షేమానికి సెపరేటుగా ఒక కమిషన్, యస్టీల సంక్షేమానికి సెపరేటుగా ఒక కమిషన్ – ఈవిధంగా రెండు కమిషన్లను విడివిడిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం . కేంద్రంలో రెండు కమిషన్లు ఉన్నాయి. ఇక్కడ కూడా రెండు కమిషన్లు ఏర్పాటు చేయండి. బిసి కమిషన్ టెర్మ్ అయిపోయింది. ఎవ్వరినీ ఎపాయింట్ చేయలేదు. రెండు సంవత్సరాల నుంచీ ఖాళీగా ఉంది. ఏ ఏ కులాలను బిసి కేటగిరీలోకి తీసుకరావాలి, ఏవిధంగా రెవ్యూ చేయాలో తెలియడం లేదు. అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. ఓసి లకు బిసి సర్టిఫికేట్లు ఇచ్చేస్తున్నారు, విశాఖపట్నం జిల్లాలో ఆ పరిస్థితి ఉంది. మొత్తం ఓసి లకు బిసి సర్టిఫికేట్లు ఇచ్చిపారేయండని అంటున్నారు, ఇచ్చేస్తున్నారంతే. దానికి ఒక క్రెడిబిలిటీ లేదు. వీటిని పర్యవేక్షించడానికి బిసి కమిషన్ వేయాలి . ఇమ్మీడియేట్‌గా వేస్తారా వేయరా? అని అడుగుతున్నాను.

మైనారిటీ కమిషన్ కూడా వేయలేదు. జనాభా లెక్కలలో బిసి గణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. యస్ అన్నారు గానీ తర్వాత దాన్ని అంగీకరించే పరిస్థితి లేకుండా పోయింది.

యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ గురించి చాలా గొప్పగా చెప్పారు. ప్రపంచంలో యస్సీ, యస్టీలను రక్షించేది మేము ఒక్కరమే, ఇంకెవ్వరూ లేరని చెప్పడం జరిగింది. ఏమి చేశారు? యస్సీ, యస్టీ సబ్ ప్లాన్ యాక్సెప్ట్ చేసిన రెండు నెలల్లోనే డీవియేషన్ ! డీవియేషన్ చేయమని ఇక్కడ హామీలు ఇచ్చారు. యాక్ట్‌లో ఆవిధంగా పొందుపరిచారు. రెండు నెలల్లోనే 8జిల్లాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను స్టోర్ చేయడానికి గోడౌన్లు నిర్మాణం చేశారు, ఆ గోడౌన్ల నిర్మాణానికి రూ.8కోట్లు కేటాయించారు. ఆ రూ.8కోట్లను కేటాయిస్తూ జీ.ఓ. నెం.5670, తేదీః14.12.12 ను జారీ చేశారు. రెండు నెలలకే డీవియేషన్, మీకే చిత్తశుద్ధి లేదే ! ఇక్కడ పెద్ద పెద్ద హామీలు ఇచ్చారు, ప్రతి మీటింగులో చెప్పుకుంటున్నారు ఇంత ఉద్ధరిస్తున్నామని . మరి మీరే డీవియేట్ అయిపోతారా?

బి.సి.సబ్‌ప్లాన్ పెడతామని పిసిసి అధ్యక్షులు అన్నారు. ముఖ్యమంత్రిగారు మొన్న తీసేశారు, బిసి సబ్‌ప్లాను లేదు ఏమీ లేదు వెళ్లవయ్యా అన్నారు. మీకు ఒక పాలసీ లేదా, ఒక విధానం లేదా? పిసిసి ప్రెసిడెంటు ఒకటి చెబుతారు, ముఖ్యమంత్రిగారు మరొకటి చెబుతారు. డీవియేషన్స్ ఉండవేమోనని అనుకున్నాం . కానీ ఏ రకంగా చేశారంటే, ఆఖరికి వైద్య విద్యలో కూడా ... సార్, హాస్పిటల్‌కు వచ్చే వాళ్లను నువ్వు యస్సీనా, నువ్వు యస్టీనా, నువ్వు బిసి నా అని అడుగుతామా? అది పద్ధతేనా? యస్సీ, యస్టీ సబ్‌ప్లాను నుంచి రూ.185 కోట్లను ఆరోగ్యశ్రీ కి ఇచ్చారు. ఆరోగశ్రీ కి ఇవ్వాల్సిన పని ఏముందండీ? యస్సీ సబ్‌ప్లాను నుంచి రూ.150కోట్లు, యస్టీ సబ్‌ప్లాన్ నుంచి రూ.35కోట్లు మొత్తం రూ.185కోట్లు ఆరోగ్యశ్రీకి ఇవ్వడం జరిగింది. ఆర్ అండ్ బి రోడ్ల మీద అందరూ నడుస్తారు. యస్సీ, యస్టీ, బిసి, ఓసి లు అందరూ నడుస్తారు. యస్సీ, యస్టీలు నడుస్తున్నారు కాబట్టి యస్సీ, యస్టీ కాంపోనెంటు నుంచి రూ. 111కోట్లు ఆర్ అండ్ బి కి కేటాయించారు. అదే విధంగా హుస్సేన్‌సాగర్ కి, మూసీ ప్రక్షాళనకు కేటాయించారు. Even now also, పులివెందుల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి యస్సీ సబ్‌ప్లాన్ నుంచి నిధులు కేటాయించడం జరిగింది. మీసేవ కార్యక్రమానికి యస్సీ కాంపోనెంటు నుంచి రూ.4కోట్లు ఇవ్వడం జరిగింది. చదవాలంటే లిస్టు చాలా వుంది గానీ టైము లేదు. ఏద్దైతే యస్సీ, యస్టీ సబ్‌ప్లాను పెట్టారో ఆ సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వమే డీవియేట్ చేసింది. ఈ బడ్జెటులో చాలా డెలిబరేట్‌గా, చాలా ధైర్యంగా గ్రాంట్స్‌ను జనరల్ బడ్జెటులో పెట్టడం జరిగింది. ఇటువంటివి లేకుండా చేయలేని పరిస్థితి రావడం జరిగింది.

బిసి లకు సంబంధించి కార్పొరేషన్స్ ఉన్నాయి, వాటికి ఒక్క రూపాయి ఇచ్చే పరిస్థితి లేదు గతంలో . ఇప్పుడు కూడా లేదు. మైనారిటీలంతా మాతోనే ఉండాలి, వాళ్లకు అంత చేస్తున్నాం ఇంత చేస్తున్నామంటూ అటు కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపించింది, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వమూ మొండి చెయ్యి చూపించింది. మేము రూ.1000కోట్లు ఇచ్చామన్నారు . అది బడ్జెటులో 0.63 శాతమే. ఇక్కడ 12శాతం మైనారిటీలున్నారు. వారికిచ్చింది బడ్జెటులో 0.63శాతం మాత్రమే. కేంద్రంలో కూడా రెండు శాతమే కేటాయించారు. దేశం మొత్తం మీద 14శాతం మైనారిటీలుంటే, మైనారిటీ వెల్ఫేర్ కోసం బడ్జె

టులో రెండు శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇక్కడ కూడా అదే పరిస్థితి ఉంది. వక్ఫ్ ల్యాండ్‌కు దిక్కులేదు. నాంపల్లిలోని హజ్ హౌస్‌కు రిపేర్లు చేసే పరిస్థితి లేదు. శంషాబాదులో ఇంకొక హజ్ హౌస్ కడతామన్నారు, అదీ లేదు. ఈరోజు హజ్ యాత్ర చేసే ముస్లింలకు అనేక నిబంధ నలు పెడుతున్నారు. భర్త వెనక భార్య వెళ్లాలి, భార్య వెనక భర్త వెళ్లాలని ఉంటే, భర్త ఒకసారి హజ్ యాత్ర చేసి వుంటే ఇప్పుడు వెళ్లడానికి వీలులేదని ఆంక్షలు విధించారు. ఇంత వరకు వాళ్లకు పాసుపోర్టు లను ఒక కమిటీ ఇచ్చేది, ఇప్పుడు ఆ కమిటీ లేదు. పాస్‌పోర్టులు మీరే సంపాదించుకోండని చెబుతు న్నారు. ఎక్కడ సంపాదించుకుంటారు? కాబట్టి ఈ ప్రభుత్వానికి ఎక్కడా కూడా చిత్తశుద్ధి లేదు. చెప్పా లంటే చాలా వున్నాయి, మరొక సమయాన్ని అవకాశంగా తీసుకుని చెబుతాం .

ఏదేమైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధంటూ లేదు. విద్యుత్ విషయంపై ఏమీ సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. చీకటి రాజ్యం . కరెంటు లేదు, 2.5లక్షల పరిశ్రమలు మూతపడిపో యాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. వ్యవసాయం లేదు. ఇళ్లల్లో కరెంటు లేదు, చదువుకోవడానికి కరెంటు లేదు. ఆసుపత్రుల్లో కరెంటు లేదు. సర్జరీలు చేయడానికి కరెంటు లేదు. ఇటువంటి పరిస్థి తుల్లో విద్యుత్ సమస్య నుండి ఎలా బయటకు వస్తారు? ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? మాకు సంవత్సరం వరకు వస్తాయి, అంతవరకు ఛాన్సెస్ లేవనే పరిస్థితి ఉంది. It is a burning topic. Law and Order problem ఉంది. మొన్న దిల్‌షుఖ్ నగర్‌లో జరిగిన ఇన్సిడెంట్ ఏమిటి? కేంద్రప్ర భుత్వం, ఢిల్లీ పోలీసులు ఫలానా ఫలానా ప్రాంతాలలో ముష్కరులు బాంబింగ్ చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్ఫర్మేషన్ పంపిస్తే, ఆ ఇన్ఫర్మేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం చెత్త బుట్టలో పడేస్తుందా?

మ.1.20

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పంపించిన సమాచారం మీద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోదా? అటువంటివి రొటీన్‌గా వచ్చే సమాచారమేనని అంటున్నది. ఢిల్లీ పోలీసులు ఉగ్రవాదులను ఇంటరాగేట్ చేసినప్పుడు వారు చెప్పిన విషయాలను బట్టి స్పెసిఫిక్ ప్లేసెస్‌ను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తూ, అలర్ట్ చేసినా దానిని ఎవరూ పట్టించుకోని పరిస్థితి. వాళ్లు పంపిన సమాచారంలో దిల్‌షుక్‌నగర్, అబిడ్స్, కోఠి, బేగంబజార్ పేర్లున్నట్లు తెలిసింది. ఆ సమాచారం వచ్చినప్పుడే కొద్దిగా కాషన్ తీసుకొని ఉంటే దిల్‌షుక్‌నగర్‌లో ఈ ఘోరం జరిగి ఉండేది కాదు. ఉగ్రవాద చర్యలను అరికట్టడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలియజేస్తున్నాను. ఎంత సేపూ ప్రభుత్వం మీద ఎవరు అవిశ్వాసం పెడతారో, ఆ అవిశ్వాసం నుండి ఎలా బయటపడాలో, ఏ ఎం.ఎల్.ఏను ఎలా లాక్కోవాలో, ఏ ఎం.ఎల్.ఏను ఎలా కొనుగోలు చేయాలో, ఈ ప్రభుత్వాన్ని ఎలా నిలబెట్టుకోవాలో అని ఆలోచిస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని ఆలోచించడం లేదు. రాష్ట్ర ప్రజలు ఏమైనా ఫరవా లేదు మనం,

మన కుటుంబాలు, మనలను నమ్ముకున్న 50, 60 పారిశ్రామిక వేత్తల కుటుంబాలు మాత్రం సుఖంగా, సంతోషంగా ఉండాలనేదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. ఈ ధ్యేయాన్ని మార్చుకొని మిగిలిన ఈ ఒక్క సంవత్సరమైనా అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ 9 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలను నిర్లక్ష్యపరిచారు. పాప ప్రక్షాళన చేసుకోవడం కోసం ఈ ఆఖరి సంవత్సరంలోనైనా అధికారాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రజానీకానికి సేవ చేయమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు అభినందనలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి ( నామినేటెడ్ ) : అధ్యక్షా, పొగడ్తలు కాని, విమర్శలు కాని హద్దులలో ఉంటే వినసొంపుగా ఉంటాయి. వీరభద్రరావు గారు చెప్పిన విషయాలు కొన్ని వాస్తవాలైనా, కొన్ని అభినందించదగినవైనా, ఏకపక్షంగా ఈ ప్రభుత్వం చేస్తున్నవన్నీ చెడ్డ పనులనీ, ఇది మంచి ప్రభుత్వం కాదని విమర్శిస్తుంటే వినేవారికి కూడా చెవులు స్విచ్ ఆఫ్ అయిపోతాయి.

(సభలో నవ్వులు)

నేను కూడా మా ప్రభుత్వాన్ని పొగుడ్తూ పోతే ఎవరూ వినకుండా చెవులు స్విచ్ ఆఫ్ చేసుకుంటారు. ప్రతి ప్రభుత్వంలో మంచి, చెడులనేవి ఉంటాయి. వీరభద్రరావు గారి స్పీచ్ బ్యాలెన్స్డ్‌గా ఉంటే ఇంకా వినసొంపుగా ఉండేది.

అధ్యక్షా, అత్యంత బలహీనుడు సైతం అత్యంత బలవంతునితో సమానంగా అవకాశం పొందడమే ప్రజాస్వామ్య విధానమని ఆర్థిక శాఖ మంత్రి గారు చెబుతూ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. అటువంటి వ్యవస్థను ఏర్పరచాలంటే కొన్ని ఎన్నికల సంస్కరణలను తీసుకురావలసిన అవసరం ఉంది. ఇప్పుడు కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఓట్లు వేయించుకొని చట్ట సభలకు ఎన్నికయ్యే విధానాన్ని సృష్టించుకున్నాం. అటువంటి విధానాన్ని రూపుమాపాలంటే.. కొన్ని సంస్కరణలను తీసుకురావడానికి చట్టసభలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇవి సింపుల్ రిఫార్మ్స్. వీటికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులేమి కేటాయించనక్కరలేదు. విప్‌ను జారీ చేస్తే బలహీనులు, డబ్బును ఖర్చు పెట్టుకోలేని వారు కూడా చట్ట సభలకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇటీవల జరిగిన ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలలో పాల్గొనడానికి కనీసం ఒక సంవత్సరం పాటు వాటాదారునిగా ఉండి, ఒకసారి అప్పు తీసుకొని ఉన్న వాళ్లే అర్హులనే రూలును సింపుల్‌గా పెట్టి ఉంటే అవకతవకలు తగ్గడానికి కొద్దిగా ఆస్కారం ఉండేది. ఇలాంటి ముఖ్యమైన, కఠినమైన అంశాలను చట్ట సభలు వదిలేస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది

అయినా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది అయినా ఒక లెజిస్లేచర్‌గా మనం దృష్టిని పెట్టడానికి అవకాశం ఉన్నా, దానిని సద్వినియోగం చేసుకోవడం లేదు. అటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. అన్నాహజారే అనినీతి గురించి ఎందుకు టేకప్ చేయాలి? ఆయనేమి పార్లమెంటేరియన్ కాదు. ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాకపోయినప్పటికి అవినీతిపై పోరాటం చేస్తున్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి చట్టాలను, సంస్కరణలను తీసుకు రావాలసిన బాధ్యత లెజిస్లేచర్ మీద ఉంటుంది. It is prime responsibility of the legislature. దానిని మనం నెగ్లెక్ట్ చేస్తున్నాము. పార్టీలకు అతీతంగా శాసన మండలి సభ్యులందరూ బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

రెండవది, నేడు అవినీతి అనేది ప్రధానమైన సమస్యగా ఉంది. ఇప్పుడు బడ్జెట్‌లో 1,60,000 కోట్లకు పైగా కేటాయించినంత మాత్రాన అదంతా ఎవరిని ఉద్దేశించి కేటాయించామో వారికి చేరదు. ఈ వ్యవస్థలో క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు అందరూ అవినీతిలో కూరుకుపోయారని అంటున్నాను. దానిని నివారించడానికి ఒక లోకాయుక్తను పెట్టుకుంటే ఏమవుతుంది? లోకాయుక్తను పెట్టుకుంటే ఇంకొక మేకును తయారుచేసినట్లవుతుందని అంటున్నారు. లోకాయుక్తను పెట్టుకుంటే ముఖ్యమంత్రికి అడ్డం వస్తుందని, మంత్రి వర్గానికి అడ్డం వస్తుందని, చట్ట సభలను అధిగమిస్తుందని ఎందుకు అనుకోవాలి? కొన్ని హద్దులను పెట్టి లోకాయుక్తను నియమించుకుంటే అధికార పార్టీ నాయకులకు కూడా చాలా వరకు మేలు జరుగుతుందని భావిస్తున్నాను. ఎందుకంటే.. ఒక ఏసీబీ ట్రాప్ జరిగితే దానిని ఏ విధంగా శాఖాపరమైన విచారణగా మార్చుకోవాలనో , అభియోగాలను డ్రాప్ చేసుకోవాలనో ఆలోచిస్తున్నారు. ఈరోజు భూముల ధరలు పెరగడం వల్ల వి.ఆర్.ఓల నుండి పోలీస్ డిపార్ట్‌మెంట్ వరకు లక్షల రూపాయలు లంచాలు తీసుకుంటున్నారు. దీనిని నిరోధించాలంటే లోకాయుక్త అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఆలస్యమైంది. లోకాయుక్తను తీసుకురావడానికి ఇదే సరైన సమయం. ఆ వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతి నిరోధక శాఖను లోకాయుక్త పరిధిలోకి తీసుకువస్తే అవినీతి తగ్గడానికి ఆస్కారం ఉంటుందనేది నా సూచన. దీనికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. దీనిని మనం చట్ట సభల ద్వారా తీసుకురావచ్చు. దీని ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ పాత్ర కూడా ఉంటుంది.

మూడవది, హైదరాబాద్ నగరంలో ఉన్న విపరీతమైన ట్రాఫిక్ రద్దీ వల్ల ఎవరైనా ఒక వ్యక్తి జిల్లాల నుండి హైదారాబాదుకు వచ్చి ఒక ఆఫీసుకు వెళ్లాలంటే ఒక రోజంతా సరిపోతుంది. నగరంలోని రెండు, మూడు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే సమయమంతా వృథా అయిపోతుంది. దీనికి పరిష్కారంగా.. అవుటర్ రింగ్ రోడ్డుకు అవతల ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌కు ఐదు, పది ఎకరాల చొప్పున మొత్తం 2000 ఎకరాలు కేటాయించి సమగ్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని నిర్మించినట్లయితే

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉంటాయి కాబట్టి వచ్చే వ్యక్తులకు కూడా సులభంగా ఉండడమే కాకుండా సమయం కూడా వృథా కాదు. పర్యావరణ పరిరక్షణకు చర్యలను తీసుకోవడంతోపాటు, సోలార్ ఎనర్జీని వాడుకోవడం, నగరంలోని వివిధ ప్రాంతాల నుండి అక్కడకు చేరుకోవడానికి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయడం వంటివి చేయాలి. ఇది భవిష్యత్తులో చాలా అవసరం. నగరంలో ట్రాఫిక్ వల్ల ఇప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నాం.

కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తన నీతి, నిజాయితీలతో ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం కల్పించారు. ఒక సైంటిఫిక్ అప్రోచ్‌తో క్రొత్త పథకాలను తీసుకురావడమే కాకుండా, వాటికి నిధులు సేకరించడం, ఆ పథకాలను కూడా వీలైనంత మేరకు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే.. ఒక ముఖ్యమంత్రి అనుకున్నంత మాత్రాన, బడ్జెట్ కేటాయించినంత మాత్రాన అన్ని పథకాలు సక్రమంగా అమలు జరగవు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే అన్ని స్థాయిలలో ఉన్న వ్యక్తులు నీతి, నిజాయితీగా, సక్రమంగా పని చేసినప్పుడే వీలవుతుంది. ప్రభుత్వ పథకాలకు నిధులను సమకూర్చి, గ్రీన్‌ఛానల్‌ను పెట్టి అన్నింటిని దారికి తీసుకువచ్చిన ఘనత కిరణ్‌కుమార్ రెడ్డి గారికి దక్కుతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ముఖ్యంగా, ప్రభుత్వం ఇటీవల **మీ సేవా** పథకాన్ని అమలులోకి తీసుకురావడం వల్ల అవినీతి చాలా వరకు తగ్గుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు దాదాపు 70 వేల అర్జీలకు మీ సేవా ద్వారా సర్టిఫికేట్లు జారీ చేస్తున్నట్లు గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడుతూ మొన్న ముఖ్యమంత్రి గారే చెప్పారు. గతంలో కుల ధృవీకరణ, జనన మరియు మరణ ధృవీకరణ వంటి పత్రాలను పొందాలంటే సంబంధిత వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కనీసం నాలుగైదు సార్లు తిరగడమే కాకుండా, ఒక్కొక్క సర్టిఫికేట్‌కు కనీసం మూడు, నాలుగు వేలు లంచం ఇవ్వవలసిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు మీ సేవా పథకం వల్ల సర్టిఫికేట్ల కోసం వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు కాబట్టి రోజుకు 70 వేల సర్టిఫికేట్లు జారీ అవుతున్నాయంటే .. ఒక్కొక్క సర్టిఫికేట్‌కు కనీసం రూ.2000ల లంచం తీసుకుంటారని లెక్క వేసుకున్నా రోజుకు దాదాపు రూ.14కోట్లు సామాన్య మానవులకు మిగులుతోంది. దీనిని ఇంకా ఎక్కువ సర్వీసులకు విస్తరింపచేస్తామని కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ప్రజలకు మేలు కలగడమే కాకుండా అవినీతిని తగ్గించడానికి కూడా దోహదపడుతుంది. అవినీతిని తగ్గించడానికి లోకాయుక్త ఒక విధంగా తోడ్పడితే, టెక్నాలజీని ఉపయోగించడమనేది మరొక విధంగా తోడ్పడుతుంది.

1.30pm

అదే విధంగా దానికి చొరవ తీసుకున్న వ్యక్తి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు. Any where registrations పద్ధతి కూడా త్వరగా అమలు చేస్తే అవినీతి తగ్గుతుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ పద్ధతినికి త్వరితగతిన అమలు చేయాలని కోరుతున్నాను. హెల్త్ విషయంలో కూడా 104, 108 గురించి చాలామంది చెబుతారు కానీ, నేను వాటి జోలికి వెళ్లడం లేదు. చాలా వరకూ గ్రామీణ ప్రాంతాలలో terminal illness లో ఉండే రోగులు క్యాన్సర్, కిడ్నీ వంటి జబ్బులు ఉన్నవారికి అంటే మెడికల్ ట్రీట్‌మెంట్ లేని వారికి కేవలం systemic ట్రీట్‌మెంట్ మాత్రమే ఉన్నవారికోసం ప్రతి జిల్లా కేంద్రంలోనూ Palliative Care Centre పెట్టాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. వాటిని ఇప్పుడు కేవలం స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి. నేను వాటిని సందర్శించడం కూడా జరిగింది. వాటికి చాలా విరాళాలు కూడా వస్తున్నాయి. ప్రభుత్వమే చొరవ తీసుకుని ఇటువంటి కార్యక్రమాలు చేస్తే పేద వారికి ఎంతో మేలు జరుగుతుంది.

పాఠశాల విద్య విషయానికి వస్తే ప్రాథమిక విద్యపైన ఎక్కువ ఫోకస్ లేకుండా పోతోంది. ఏ గ్రామానికి వెళ్లి చూసినా పొద్దున్నే స్కూల్ వ్యాన్లు వస్తున్నాయి, పిల్లలంతా ప్రైవేటు పాఠశాలలకు వెడుతున్నారు. దాదాపు రూ.15, 16 వేల కోట్ల బడ్జెటును సంవత్సరానికి ఈ రాష్ట్రప్రభుత్వం విద్య కోసం కేటాయించినప్పటికీ గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ చదువులంటే విశ్వాసం తగ్గిపోతోంది. ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపిస్తున్నారు. కాబట్టి ప్రాథమిక విద్యపై తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

పింఛను విషయంలో వృద్ధులు చాలామంది పోస్టాఫీసుకు వెళ్లలేకపోతున్నారు. పోస్టాఫీసులోనే ఖచ్చితంగా తీసుకోవాలని నిబంధన పెట్టారు. కాబట్టి ఆ విధంగా వెళ్లలేని వారికోసం ఇళ్ల దగ్గరే ఇచ్చేటట్లుగా చేయాలి. రెవెన్యూ విషయానికి వస్తే భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వి.ఆర్.వోలు, ఆర్.ఐలు అర్హత లేకపోయినా పట్టాలు ఇస్తున్నారు. అటువంటి వాటిని గుర్తించి మళ్లీ అర్జీలు పెట్టుకుంటే మహా అయితే వాటిని రద్దు చేస్తున్నారు తప్ప చేసిన ఇష్యూ చేసిన వారిమీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. వి.ఆర్.వో గానీ, తహశీల్దారు గానీ తప్పుడు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చినట్లయితే దానిని రద్దు చేయడమే పరిష్కారం కాదు వారిపై తగిన చర్య తీసుకోవాలి. నాకు తెలిసిన విషయం చెబుతాను సార్ – ఒక కోటి రూపాయలు విలువ చేసే DKT భూమిని తహశీల్దారు ఇది DKT భూమి అని వ్రాశారు. సబ్ కలెక్టర్, ఐఏఎస్ ఆఫీసర్ ఇది DKT అని వ్రాశారు. కానీ, కలెక్టరు కార్యాలయంలో ఇది DKT కాదు material evidence లేదని ఒక వాక్యం వ్రాసి ఆ

భూమిని వెయ్యి కోట్లు ఉంటే వ్యక్తికి అప్పజెప్పారు. భూముల విలువ పెరగడం వల్ల ఈ విధంగా జరుగుతోంది కాబట్టి అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

వెటర్నరీ విషయానికి వస్తే –రాష్ట్రప్రభుత్వం బడ్జెటు కేటాయించినా కూడా ఇతర రాష్ట్రాలనుండి ఆవులను కొనాలని చెబుతున్నారు. అది కూడా ఆథరైజ్డ్ ఏజెంట్స్‌ని అపాయింట్ చేసి పక్క రాష్ట్రాలకు ఈ ఆవులనే తీసుకువెడుతున్నారు. ఉదాహరణకు పలమనేరు ప్రాంతంలో ఇదే జరుగుతోంది. అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పక్క రాష్ట్రంలో సంత జరిగితే ఈ ప్రాంతంలో ఉన్న ఆవులనే తీసుకువెళ్లి సంబంధిత శాఖ ఇచ్చే సబ్సిడీని ఆ ఏజెంట్స్ కలుపుకొని ఇంకా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. కాబట్టి వెటర్నరీ శాఖలో పశు క్రాంతి కింద వీటన్నింటినీ సవరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను.

అటవీ శాఖకు సంబంధించి 33శాతం స్థలం ఉండాలి. కానీ, బడ్జెటు కేటాయింపులు గానీ, రెవెన్యూ గానీ ఏమీ లేవు. ఫారెస్ట్‌లో రాక్‌షీట్ లేకుండా, మామూలు భూమి మీద కూడా మీరు చెట్లు నాటండి అని చెబితే బడ్జెట్ లేదంటారు. సారవంతమైన భూమి అయినా కూడా అదే మాట చెబుతారు. కేవలం రికార్డులో it is a forest. సామాజిక అటవీ పెంపకం కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. 20 సంవత్సరాల క్రితం రోడ్డు పక్కన social forestry ఉండి బాగుండేది. కాబట్టి సామాజిక అటవీ పెంపకానికి కూడా తగిన బడ్జెటు ఇచ్చి ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది.

సెరికల్చర్ గురించి మాట్లాడాలంటే – ఈ రాష్ట్రప్రభుత్వం సెరి కల్చర్ రైతులకు మంచి సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతోంది. దానికి ఈ రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గత సంవత్సరం 69 శాతం బడ్జెటును కేటాయించారు. అంతకుముందు cacoon market లో వచ్చే ఆదాయం మీదనే సబ్సిడీ ఇచ్చారు. మా ప్రాంతమంతా సెరికల్చర్ కాబట్టి నేను ఈ విషయాన్ని చెబుతున్నాను. అదే విధంగా సిల్క్ వీవర్స్‌కు సంబంధించి 45మందికి నెలకు రూ.600ల చొప్పున ఇస్తున్నారు. సిల్క్‌కు సంబంధించి ముందు కర్ణాటకకు reeling కు పంపించేవారు. కానీ, ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా reeling కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

చిత్తూరు జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రిగారిని అభినందించాలి. అక్కడ ఉన్న త్రాగునీటి సమస్యను గ్రహించి దాదాపు 7వేల కోట్ల రూపాయలతో చిత్తూరు జిల్లా త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు ఉపరితల నీటిని అందించడం జరుగుతున్నది. ఇక బోర్లపై ఆధారపడే పరిస్థితే ఉండదు. పడమట ప్రాంతంలో అయితే త్రాగడానికి మంచి నీళ్లు లేక పోయినా, ఫ్లోరైడ్ నీటిని ఇవ్వండి అని అడిగేవారు. అట్టి పరిస్థితులలో కండలేరు నుండి 4 టి.ఎమ్.సిల నీటిని జిల్లాకంతటికీ పైప్‌లైన్ ద్వారా

అందించే పథకం ఏర్పాటు చేశారు.  ఈ పథకాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరింపచేయవచ్చు. చిత్తూరు జిల్లా ముఖ్యమంత్రిగారి  స్వంత జిల్లా అని విమర్శించే బదులు మిగతావారు మా జిల్లాలకు కూడా ఇవ్వమని అడిగితే బాగుంటుంది. అదే విధంగా రూ.1500కోట్లతో  కార్ల కంపెనీని ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఒప్పించి మన రాష్ట్రానికి తీసుకువచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను.  అన్ని రకాలుగా తమిళనాడు అనుకూలంగా ఉన్నప్పటికీ కార్ల ఫ్యాక్టరీ వారు మనరాష్ట్రానికి వచ్చేందుకు ముఖ్యకారణం మన గౌరవ  ముఖ్యమంత్రిగారి మీద ఉన్న విశ్వాసం మరియు వారు చేసిన ప్రయత్నమేనని భావిస్తున్నాను. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి మన రాష్ట్రానికి  two major investment and manufacturing zonesకు తీసుకురావడం  ముదావహం.  అందుకు వారిని అభినందిస్తున్నాను. దాదాపు 6 లక్షల ఉద్యోగాలతో రూ.30వేల కోట్ల  కేంద్రప్రభుత్వ నిధులతో దానిని అభివృద్ధి చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీలు మెదక్ జిల్లాలో, జహీరాబాదు మరియు చిత్తూరు జిల్లాకు రావడం  మా అదృష్టంగా భావిస్తున్నాను. ఇవన్నీ లాంగ్‌టర్మ్‌లో ఫలితాలనిచ్చే పథకాలు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN :  Now, the House is adjourned to meet again at 10-00 a.m. on Monday, the 25th March, 2013.

( Then the House adjourned at 1-36 p.m.)